# వాహనం – లోన్ ఒప్పందం

ఈ ఒప్పంద పత్రం ___________ వద్ద _________ తేదీన క్రింద తెలిపిన వారి మధ్య జరపబడినది
ప్రత్యేకంగా వివరించబడి మరియు షెడ్యూలు నందు తెలిపినటువంటి ఋణగ్రహీత, సహ ఋణ గ్రహీత మరియు సహ దరఖాస్తుదారుడు (ఇకపై వీరిని ఋణగ్రహీత అని పలికెదము) మరియు ప్రత్యేకంగా వివరించబడి షెడ్యూలు నందు తెలిపిన హామీదారుడు (ఇకపై వీరిని హామీదారునిగా పలికెదము) ఇకపైనుండి అతని/ఆమె/వారి యొక్క వారసులను, నిర్వాహకులను, అధికారులను, నామినీలను, న్యాయవాదులను మరియు చట్టపరమైన అధికారులను (ఋణగ్రహీత/హామీదారుడు ఒక స్వతంత్ర్య వ్యక్తి/ యాజమాని అయిన ఎడల), ఆసక్తి కలిగిన వారసుల వంటి సందర్భాలు, (ఋణగ్రహీత/హామీదారుడు ఒక 1956 నాటి సంస్థల చట్టం క్రింద స్థాపించబడిన సంస్థ అయిన లేదా కార్పొరేట్ సంస్థ అయిన ఎడల) ఆ సంస్థ యొక్క సమయానుగుణ భాగస్వాములు, వారిలో మిగిలిన వారు మరియు వారి వారసులు, నిర్వాహకులను, అధికారులను, చట్టపరమైన అధికారులను మరియు భాగస్వాముల వారసులు (ఋణగ్రహీత/హామీదారుడు ఒక భాగస్వామ్య సంస్థ అయిన ఎడల) ఒక భాగంగా ఉంటారు

మరియు

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఈ సంస్థ 1956 సంస్థల చట్టం క్రింద స్థాపించబడినది మరియు దీని ధృవీకరించబడిన కార్యాలయం ముంబయి పూణె రోడ్, ఆకుర్డి, పూణె–411035 (ఇకపై "బిఎఫ్ఎల్ అని పిలిచెదము) నందు కలదు మరియు దీని శాఖ & ప్రాంతీయ కార్యాలయం దేశంలోని వివిధ భాగాలలో కలిగిన ఈ సంస్థ రెండవ భాగంగా ఉండును.

ఋణగ్రహీత బిఎఫ్ఎల్‌తో షెడ్యూలు యొక్క భాగం ఎ నందు తెలిపిన అమ్మకపుదారుడు/అధికారిక బజాజ్ ఆటో లిమిటెడ్ డీలర్ వద్ద షెడ్యూలు యొక్క భాగం బి నందు తెలిపిన ఉత్పత్తిని కొనుగోలు చేయుట కొరకు లోను అవసరం కలిగివున్నారని మరియు బిఎఫ్ఎల్ చే ఋణగ్రహీతకు ఆయా వాహనపు కొనుగోలు నిమిత్తం ఋణము రూ.________ను (అక్షరాలా ______________________ ______________________) సహాయంగా అందించవలసినదిగా అభ్యర్ధించడం జరిగినది. దానికి బిఎఫ్ఎల్ తగిన వడ్డీ రేటుతో నిర్ణీత సెలల వ్యవధి కొరకు (దరఖాస్తు పత్రం, సమర్పించిన పత్రములు, ఋణగ్రహీతచే నింపబడి మరింత సంతకం చేయబడిన ఒప్పందపత్రం ఆధారంగా) ఇవ్వడానికి అంగీకరిస్తూ మరియు నియమాలు, షరతులకు ఋణగ్రహీతకు తెలియజేస్తూ, ఆయా ఋణగ్రహీత/సహ ఋణగ్రహీత, సహ దరఖాస్తుదారుడు మరియు హామీదారుడు ఈ ఋణం మంజూరుకు అంగీకారం తెలుపుతున్నారు.

పద నిర్వచనాలు:

a. **దరఖాస్తు పత్రం** అనగా, ఋణగ్రహీతచే బిఎఫ్ఎల్ నకు ఈ ఋణ సౌకర్యమును పొందుటకు సమర్పించబడిన ఋణము కొరకు దరఖాస్తు పత్రంతో పాటు ప్రాధమిక ఋణ సదుపాయం/అప్రైజల్ పత్రం మరియు ఇతరత్రా సమాచారం, వివరణములు, లేఖలు మరియు ప్రకటనలు లేదా పైన పేర్కొన్న ఋణ మంజూరు కొరకు ఎప్పటికపుడు సంప్రదింపులు జరుపు ఇతర వ్యక్తులు సమర్పించిన పత్రములు
b. **ఆటో డెబిట్ మ్యాండేట్** ను ఇకపై ఎడిఎమ్ అని పిలిచెదము, దీనిని ఋణగ్రహీత యొక్క నియమాలు/అభ్యర్ధనల పరంగా ఋణగ్రహీత ఖాతా నుండి సొమ్మును బిఎఫ్ఎల్ ఖాతాలోనికి వాయిదాల సొమ్మును అందించుటకు వ్రాత పూర్వకంగా బ్యాంకునకు ఇచ్చుట.
c. **ఋణగ్రహీత** అనగా ఉమ్మడిగా సహ–దరఖాస్తుదారు/సహ–ఋణగ్రహీతలకు, ఎవరికైతే లోను సొమ్ము బిఎఫ్ఎల్ ద్వారా ఆయా దరఖాస్తుదారులతో దరఖాస్తుపై ఆధారంగా మంజూరు చేయబడినదో, అటువంటి దరఖాస్తుదారులు మరియు సహ–దరఖాస్తుదారులు/సహ–ఋణగ్రహీతలు. ఈ ఋణగ్రహీతలపై ఆదారపడి బిఎఫ్ఎల్ ఫైనాన్స్/లోను సౌకర్యం కలుగచేయబడును. ఒకవేళ ఋణగ్రహీత క్రింది సందర్భాలలో ఉన్న పక్షంలో తన వారసులు లేదా అంగీకరించబడిన వారు
   I. ఒకవేళ ఋణగ్రహీత కంపెనీల చట్టం 1956 క్రింద ధృవీకరించబడిన ఒక కంపెనీ అయితే అతని వారసులు మరియు అంగీకరించబడినవారు,
   II. ఒకవేళ ఋణగ్రహీత భారతీయ భాగస్వామ్య చట్టం 1932 క్రింద వచ్చే ఒక సంస్థ అయితే, ప్రతి ఒక్క భాగస్వామి మరియు భాగస్వాముల యొక్క మిగిలినవారు
   III. సమయానుగుణంగా వారి సంబంధిత వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, నిర్వాహకులు, అధికారులు మరియు అంగీకరింపబడినవారు.
   IV. ఒకవేళ ఋణగ్రహీత ఒక విడివ్యక్తి లేదా వ్యాపారాన్ని ఏకైక వృత్తిగా కలిగివుంటే అతని/ఆమె వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, నిర్వాహకులు, అధికారలు, అంగీకరించబడినవారు
d. **ఋణగ్రహీత బాకీ** అనగా ఫైనాన్స్/లోను సౌకర్యం యొక్క చెల్లించవలసిన బాకీ, వడ్డీ, ఇతర వడ్డీలు, రుసుము, ధరలు, ఖర్చులు, స్టాంపు డ్యూటీ మరియు అన్ని ఇతర ఖర్చులు మొదలైనవి.
e. **డిపాల్ట్ వడ్డీ** అనగా ఒప్పందం యొక్క విభాగం 3 నందు వివరించిన విధంగా ఏదేని డిపాల్టు సందర్భంలో సొమ్ము చెల్లింపు వరకు గల చెల్లింపు తేది
f. **ప్రత్యక్ష నగదు సేకరణ** ను ఇకపై డిసిసి అని పిలిచెదము, ఇది వివిధ ప్రాంతాలలోని బజాజ్ ఆటో లిమిటెడ్ యొక్క అధికారిక ఔట్‌లెట్ల బిఎఫ్ఎల్ ప్రతినిధులు/ఏజెంట్లు ద్వారా నగదును సేకరించు ఒక విధానం
g. **చెల్లింపు తేది** అనగా లోను, వడ్డీ మరియు ఇతర సొమ్మును మొత్తమన్నింటినీ కలిపి ఋణగ్రహీత బాకీపడిన సొమ్మును చెల్లించవలసిన చివరి తేది
h. **డిడక్షన్ ఎట్ సోర్స్** ను ఇకపై డిఎఎస్ అని పిలిచెదము, ఈ విధానంలో సెలసరి వాయిదాలను ఋణగ్రహీత పనిచేస్తున్న సంస్థ నుండి మినహాయించుకుని బిఎఫ్ఎల్ యొక్క అధికారిక ప్రతినిధులకు అందజేయుట
i. **ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సిస్టమ్** ను ఇకపై ఇసిఎస్ అని పిలిచెదము. ఈ విధానములో నిధుల పంపకం ఎలక్ట్రానికల్‌గా ఉండి, నగదు బదిలీకి చెందిన సందేశం ఎలక్ట్రానికల్‌గా లేదా నగదు బదిలీకి చెందిన సందేశం ఒక చిత్రం రూపంలో ఎలక్ట్రానికల్‌గా అందజేయబడి సొమ్ము ఎలక్ట్రానికల్ గా చెక్కు రూపంలో లేదా నగదు వివిధ రూపాల ప్లాస్టిక్ కార్డుల రూపంలోనికి మార్పిడి అగు ఒక సౌకర్యం.
j. **ఈ–పేమెంట్** అనగా నగదు బదిలీ చేయడానికి ఎలక్ట్రానిక్ మోడ్ అనగా ఇంటర్నెట్, ఆన్‌లైన్, మొబైల్, ఈ–పర్స్/ఈ–వాలెట్, వర్చువల్ కార్డ్ వంటి భారతీయ రిజర్వ్ బ్యాంక్ అంగీకరించిన విధానాలు.
k. **హామీదారుడు** అనగా ఒప్పందంలోని ఋణగ్రహీత యొక్క లోనుకు హామీని అందించే ఒక వ్యక్తి మరియు హామీదారుని లక్షణం ఆధారంగా (ఎ) ఒకవేళ హామీదారుడు కంపెనీల చట్టం 1956 క్రింద ధృవీకరించబడిన ఒక కంపెనీ అయితే అతని వారసులు మరియు అంగీకరించబడినవారు, (బి) ఒకవేళ హామీదారుడు భారతీయ భాగస్వామ్య చట్టం 1932 క్రింద వచ్చే ఒక సంస్థ అయితే, ప్రతి ఒక్క భాగస్వామి మరియు భాగస్వాముల యొక్క మిగిలినవారు సమయానుగుణంగా వారి సంబంధిత వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, నిర్వాహకులు, అధికారులు మరియు అంగీకరింపబడినవారు. (సి) ఒకవేళ హామీదారుడు ఒక విడివ్యక్తి లేదా వ్యాపారాన్ని ఏకైక వృత్తిగా కలిగివుంటే అతని/ఆమె వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, నిర్వాహకులు, అధికారులు మరియు అంగీకరించబడినవారు
l. **వాయిదాలు/ఇఎమ్ఐ** అనగా అసలు సొమ్ము మరియు వడ్డీ సొమ్ములను కలిపి బాకీని తగ్గించుటకు సెల/త్రైమాసికంగా/లేదా ఇతర కాలవ్యవధులలో అంగీకరించిన విధంగా లోను సొమ్మును తీర్చడానికి ఒక ప్రత్యేక కాలవ్యవధి కొరకు విభజించిన సొమ్ము.
m. **వడ్డీ** అనగా వడ్డీ యొక్క స్థిరమైన రేటు లేదా మార్పు చెందుతూ ఉండే రేటు
n. **లోను** అనగా ఒప్పందంలోని నియమాలు షరతులకు అనుగుణంగా బిఎఫ్ఎల్ నకు తిరిగి చెల్లించుటకు అంగీకరించి తన అవసరాలకు కొరకు బిఎఫ్ఎల్ నుండి మంజూరు చేయించుకున్న సొమ్ము
o. **పిడిసి** అనగా పోస్ట్ డేటెడ్ చెక్ అనగా బిఎఫ్ఎల్ కొరకు ప్రతి వాయిదాలోను ఆయా తేదిని జతచేస్తూ వాయిదా తేదీలను కలిగివుండి ఋణగ్రహీతచే ఇవ్వబడిన ముందరి తేది చెక్కులు
p. **ప్రొడక్ట్** అనగా షెడ్యూలు నందు భాగం బి నందు ఋణగ్రహీతచే ఇవ్వబడిన వస్తువు మరియు ఈ ఒప్పందము యొక్క తేదికి ముందు లేదా తరువాత మార్పిడులు మరియు పునరుద్ధరణలు అన్ని కలిపిన వస్తువు
q. **పీనల్ చార్జీలు** అనగా వాయిదా చెల్లింపు తేదీన జరగనపుడు ఆ ఆలస్యమునకు అయిన ఖర్చులు
r. **బౌన్స్ చార్జీలు** అనగా ఋణగ్రహీత/సహ దరఖాస్తుదారు/సహ ఋణగ్రహీత వాయిదాలను చెల్లించుట కొరకు ఇచ్చిన ముందరి తేది చెక్కులు/ఇసిఎస్/ఎడిఎమ్ చెల్లకపోయిన పక్షంలో చెల్లించవలసిన చార్జీలు
s. **షెడ్యూలు** అనగా ఒప్పంద పత్రం యొక్క భాగం మరియు పార్శిల్‌ను స్థాపించు లోను/ఫైనాన్షియల్ సౌకర్యము యొక్క పూర్తి వివరాలు
t. **అధికారిక డీలర్:** బజాజ్ ఆటో లిమిటెడ్ మరియు అధికారిక బిఎఫ్ఎల్ చే ధృవీకరించబడిన భాగస్వామ్య సంస్థ/యాజమాన్య షిప్ పరిగణన/ప్రైవేట్/పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ

**II ఋణ మంజూరు యొక్క నియమాలు లేదా షరతులు:**

1. ఋణగ్రహీత ఋణ మంజూరు విధానముకు అర్ధం చేసుకుని ఉండవలెను. ఋణగ్రహీత ఈ ఋణ మంజూరు ప్రభావ వంతమైనదిగా మరియు ఋణంగా లభించు మొత్తం బిఎఫ్ఎల్ నుండి బజాజ్ ఆటో లిమిటెడ్ లేదా తన ఆర్డర్ ప్రకారం మంజూరు కావించబడుతుంది.
2. ఆయా ఋణగ్రహీత ఈ ఫైనాన్స్/ఋణ పథకం నందు వర్తించే తిరిగి చెల్లించబడని ముందస్తు వడ్డీ/సేవా చార్జీలు మరియు ఇతర చార్జీలను చెల్లించవలెను, ఈ తిరిగి చెల్లించబడని ముందస్తు వడ్డీ/సేవా చార్జీలు మరియు ఇతర చార్జీలు బిఎఫ్ఎల్ చే ఋణం విడుదల చేయబడు సమయంలో బిఎఫ్ఎల్ చే విడుదల చేయబడుతున్న ఋణ మొత్తం నుండి మినహాయించుకోవడం జరుగుతుంది.
3. ఋణగ్రహీత అంగీకరించి నిర్ధారించినవి ఏమనగా:
   I. మంజూరు అయిన లోను బిఎఫ్ఎల్ చే నిర్ణయించబడిన విధంగా ఒకే మొత్తంగా లేదా వాయిదాల రూపంలో విడుదల చేయడం జరుగును.
   II. విడుదల అయిన లోను మొత్తమును ఋణగ్రహీత షెడ్యూలు యొక్క భాగం ఎ నందు తెలిపిన మొదటి చెల్లింపు తేదీ నుండి మొదలుకొని ______ సెలల వ్యవధిలో తిరిగి
   III. చెల్లించవలసి ఉండును
   IV. విడుదల లోను మొత్తమును ఋణగ్రహీతకు బదులుగా డీలరుకు నేరుగా చెల్లించుటకు బిఎఫ్ఎల్ అధికారం కలిగివున్నది. దీనితో పాటుగా షెడ్యూలు ఎ నందు తెలిపిన విధంగా
   V. ఫనాన్స్ చార్జీలు/తగ్గించిన రేటుపై వడ్డీ మొదలగున వాటిని ఋణగ్రహీత ఒప్పంద పత్రంలో తెలిపిన విధంగా తిరిగి చెల్లించవలెను.
   VI. బిఎఫ్ఎల్ క్రింద తెలిపిన వాటిపై హక్కులు కలిగివున్నది:
      a) షెడ్యూలు యొక్క విభాగం బి పరంగా ప్రతి బౌన్సుపై రూ.350/– వరకు బౌన్స్ చార్జీలు
      b) బాకీసొమ్మును నిరంతరంగా తిరిగి చెల్లించనపుడు, షెడ్యూలు యొక్క విభాగం బి ప్రకారం వాస్తవంగా చెల్లించిన తేది నుండి చెల్లించవలసిన తేదీ ఆధారంగా సెలకు 3% నకు మించకుండా జరిమానా విధించబడును
      c) బిఎఫ్ఎల్ పూర్తిగా సంతృప్తిని తెలియపరచే వరకు, షెడ్యూల్ యొక్క భాగం బి నందు వివరంచిన ఉత్పత్తి లోను మొత్తమునకు హామీగా ఉపయోగించకోబడునని ఋణగ్రహీతలు తెలుసుకొనవలెను
4. ఋణగ్రహీత లోను మొత్తమును ఆయా ఉత్పత్తి యొక్క కొనుగోలునకు, దానికి అవసరమైన ఖర్చుల కొరకు తప్ప మరే ఇతరములకు ఉపయోగించరాదు
5. ఋణగ్రహీత షెడ్యూలు ఎ నందు తెలిపిన విధంగా తీసుకున్న అసలు (లోను మొత్తం) మరియు ఫైనాన్స్ చార్జీలు/వడ్డీ లను సెలసరి వాయిదాలలో చెల్లించవలెను
6. ప్రతి వాయిదా చివరిలో సంతులనం పద్ధతిని తగ్గించడం మరియు మిగిలివున్న అసలుపై ఆధారపడి ఫైనాన్స్ చార్జీలు మారును
7. ఏపైనా రేట్లు, పన్నులు, చార్జీలు, సుంకాలు మరియు సొమ్ము విలువలలో ఏపైనా పెరుగుదల ఉంటే వాయిదా మొత్తం కూడా పెరుగును. పైన పేర్కొన్నటువంటి రేట్లు, పన్నులు, చార్జీలు, సుంకాలు మరియు సొమ్ము విలువలలో ఇటువంటి మార్పులు మంజూరు చేయబడిన లోనుపై దానికదే ఋణగ్రహీత, హామీదారులకు ఎటువంటి నోటీసు లేకుండా ఒక భాగంగా చేర్చబడును.
8. వాయిదాలను చెల్లించడానికి చివరితేది షెడ్యూలు నందలి భాగం ఎ నందు సూచించబడినది మరియు ఇది ఒప్పంద పత్రము ముఖ్య భాగమని గమనించవలెను
9. సహ దరఖాస్తుదారులు/సహ–ఋణగ్రహీతలు/హామీదారులు బిఎఫ్ఎల్ పరిగణన ప్రకారం పేర్కొన్న లోను మొత్తమును ఋణగ్రహీత బిఎఫ్ఎల్ నకు అంగీకరంచడం, హామీ అందించడం చేయవలెను.

10. ఋణగ్రహీత/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు/హామీదారుడు బిఎఫ్ఎల్ నకు నిర్ధారించునది/అంగీకరించునది ఏమనగా అతడు/ఆమె/వారు బిఎఫ్ఎల్ నకు అందించిన ఏదైనా లేదా మొత్తం సమాచారమును బయలుపరచుటకు, ఏదైనా క్రెడిట్ బ్యూరో లేదా బిఎఫ్ఎల్ నిర్ధారించుకున్న ఎవరైనా వ్యక్తికి తెలియజేయడానికి హక్కును కలిగివున్నది.

**11. వాయిదా సొమ్ము యొక్క చెల్లింపు:**

I. ఋణగ్రహీత చెల్లింపు విధానాలలో దేనినైనా అనుసరించుటకు అతను/ఆమె/వారు అంగీకరించును మరియు:

II. ఈ ఒప్పంద పత్రంలో తెలిపినట్లుగా బిఎఫ్ఎల్ నకు ఋణపడివున్న సొమ్ము మొత్తమునకు ముందరి తేది వేయబడిన చెక్కులను ఋణగ్రహీత బిఎఫ్ఎల్ నకు అందించినారు. ఈ ప్రతీ చెక్కు మంజూరు చేయబడిన లోను యొక్క వాయిదాలను చెల్లించవలసిన తేది ఆధారంగా ఇవ్వబడినవి. ఋణగ్రస్తుడు ఏవిధమైన షరతులు లేకుండా, అంగీకరించునది ఏమనగా ముందరి తేది వేయబడిన ఈ చెక్కులను ఈ ఒప్పంద పత్రం ప్రారంభానికి ముందు లేదా ఆ సమయంలో ఇవ్వబడినవని, ఏ చెక్కులు ఎట్టి పరిస్థితిలోను చెల్లనని, తరువాత ఏ ఇతర కారణాల కారణంగా ఇవి చెల్లవు అని ఋణగ్రహీత తెలియజేయరాదని అంగీకరించవలెను. అంతేకాకుండా ఋణగ్రహీత అంగీకరంచవలసినది ఏమనగా తను అందించిన ముందరి తేది చెక్కులు అందించిన బ్యాంకు ఖాతా నందు తగిన సొమ్ము ఉన్నదని, మరియు ఈ చెక్కులు అందించిన బ్యాంకు ఖాతాను మూసివేయడం జరగదని మరియు బిఎఫ్ఎల్ నకు ఈ చెక్కులను బ్యాంకులో వేయరాదని ఏవిధమైన నోటీసులు పంపడం జరగదని లేదా తన బ్యాంకు నకు ఈ చెక్కులను చెల్లనివ్వంకుడా ఏవిధమైన ఆదేశాలు ఇవ్వడం జరగదని అంగీకరించవలెను. అంతేకాకుండా ఋణగ్రహీత అంగీకరించవలసినది ఏమనగా ఈ ఒప్పంద పత్రంలోని లోను సౌకర్యం బిఎఫ్ఎల్ చే ఇవ్వబడినదని, ఈ లోను సొమ్మును తిరిగి చెల్లించుటకు ఈ ఒప్పందపత్రంలో అంగీకరించినట్లుగా బిఎఫ్ఎల్ నకు ముందరి తేది వేయబడిన చెక్కులను ఇవ్వడం జరిగినదని, ఈ ముందరి తేది చెక్కుల వివరములు షెడ్యూలు యొక్క భాగం ఇ (1) నందు మరింత వివరముగా ఇవ్వబడినదని అంగీకరించవలెను. ఋణగ్రహీత చెక్కులను మార్చుటకు, కొత్త చెక్కులను అందించుటకు గాను బిఎఫ్ఎల్ నకు రూ. 500/– నకు ఎక్కువ కాకుండా సొమ్మును చెల్లించవలసి ఉంటుంది.

III. ఋణగ్రహీతకు ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలను బిఎఫ్ఎల్ నకు వీలుపడినట్లుగా బాకీపడిన సొమ్మునంతటిని కవర్ చేస్తూ బిఎఫ్ఎల్ అందజేయును. ఋణగ్రహీత ఏవిధమైన షరతులు లేకుండా, ఒప్పంద పత్రం నిర్వహణకు ముందు లేదా తరువాత అయినా ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాల యొక్క తేదీ నుండి వాయిదా చెల్లించవలసిన నెల యొక్క 30వ తేదీ వరకు ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలను ఏ కారణం చేతనైనా చెల్లవని తెలియజేయరాదు. అంతేకాకుండా ఋణగ్రహీత ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలు అందించిన బ్యాంకు ఖాతానందు తగినన్ని నిధులు ఉండేలా నిర్ధారణ చేసుకోవలెను మరియు ఋణగ్రహీత ఏ సమయంలోను ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలు అందించిన బ్యాంకు ఖాతాను మూసివేయరాదు మరియు బిఎఫ్ఎల్ నకు ఆయా బ్యాంకునకు ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలను ఇవ్వరాదని విన్నవించరాదు మరియు తన యొక్క బ్యాంకునకు ఈ ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలను చెల్లుబాటు చేయకూడదని ఏ విధమైన ఆదేశాలను చేయరాదు. ఇవేకాకుండా ఋణగ్రహీత నిర్ధారించవలసినవి ఏమనగా ఈ ఒప్పంద పత్రంపై బిఎఫ్ఎల్ చే లోను సౌకర్యం సమర్పించబడిన ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాల ఆధారంగా మంజూరు చేయబడినదని, వీటి ద్వారానే ఋణగ్రహీత నుండి బిఎఫ్ఎల్ నకు లోను మొత్తం వాయిదాల రూపంలో తిరిగి చెల్లించుటకు అంగీకరించబడినదని షెడ్యూలు యొక్క భాగం ఇ(2) నందు మరింత క్లుప్తంగా వివరించబడినది. ఋణగ్రహీత ఈ ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలను మార్చి, కొత్త ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలను అందించుటకు గాను బిఎఫ్ఎల్ నకు రూ. 500/– ఎక్కువ కాకుండా మార్పిడి రుసుము చెల్లించుటకు ఋణగ్రహీతకు అర్హత ఉన్నది.

IV. ఋణగ్రహీత విభాగం 3(4) ప్రకారం లావాదేవీ జరగని పక్షంలో, చెల్లించవల్సిన చార్జీల చెల్లింపులో జాప్యం మరియు వాయిదా చెల్లింపులో జాప్యం వంటి వానికి బౌన్సు చార్జీలు చెల్లించుట కొరకు అంగీకారం తెలపవలెను. వీని గురించి షెడ్యూల్ బి నందలి విభాగం 3(4) నందు మరింత వివరంగా ఇవ్వడం జరిగినది.

V. ఫైనాన్సింగ్ ఏర్పాటు కొరకు నేరుగా చెల్లించే విధానంలోని ఏదైనా లోను పథకం క్రింద కొరకు ఋణగ్రహీత యొక్క జీతం జమ అయ్యే ఖాతా నుండి నెలసరి వాయిదాలు తగ్గించుకొను పక్షంలో, ఆలస్యం కాబడిన సొమ్ము యొక్క వడ్డీని బిఎఫ్ఎల్ నకు ఋణగ్రహీతచే చెల్లించుటకు గాను, వారి ఖాతా నందలి సొమ్ము తీసుకోబడినప్పటికీ, ఋణగ్రహీత నుండి సొమ్మును తీసుకున్న తేదీని వాయిదా యొక్క చెల్లింపు తేదిగా పరిగణిస్తారు

VI. ఋణగ్రహీత ఏ విధమైన ఆలస్యం లేకుండా డబ్బు రూపంలో లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో నెలసరి వాయిదాలు చెల్లించడానికి విన్నపం చేసుకున్నప్పుడు, బిఎఫ్ఎల్ దాని అంగీకారంతో ఋణగ్రహీతకు ముందు తేది వేసిన చెక్కులు, ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాల అవసరం లేకుండా కూడా లోనును మంజూరు చేయవచ్చును.

VII. ఇవ్వబడిన పిడిసి/ ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలు ఋణగ్రహీత యొక్క బ్యాంకు నుండి సాంకేతిక సమస్యలు/బ్యాంకు సిబ్బంది తప్పిదం, క్లియరింగ్ హౌస్ సమస్య/తగినంత నిధులు లేకపోవడం లేదా వేరే ఇతర సమస్యల వలన అయినా వెనుకకు పంపబడినపుడు, బిఎఫ్ఎల్ అటువంటి పిడిసి/ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలను ఏ విధమైన నోటీస్ లేకుండా బ్యాంకు నందు ప్రవేశపెట్టడానికి బిఎఫ్ఎస్ అధికారం కలిగివున్నది మరియు దీనిని గుర్తించడం జరగని పక్షంలో పూర్తి మొత్తాన్ని ఋణగ్రహీత బిఎఫ్ఎల్ నకు వెంటనే మరొక నోటిసు అవసరం లేకుండా చెల్లించవలసి ఉండును. పైన పేర్కొన్న (పిడిసి/ ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరేదైనా ఎలక్ట్రానిక్ మరియు ఇతర క్లియరింగ్ ఆదేశాలు) సౌకర్యం ఋణగ్రహీత యొక్క విన్నపం ఆధారంగా బిఎఫ్ఎల్ అంగీకరించినదని నిర్ధారించవలెను మరియు చెల్లించవలసిన నెలసరి వాయిదాలు ఏవిధమైన ఆలస్యం లేకుండా మరియు బిఎఫ్ఎస్ నోటీసు లేకుండా చెల్లించవలసిన భాధ్యత పూర్తిగా ఋణగ్రహీతదే.

VIII. బిఎఫ్ఎల్ ఏ విధమైనటువంటి సమస్యలను ఎదుర్కొంటున్న పక్షంలో వాయిదాల చెల్లింపు కొరకు ఋణగ్రహీత అందించిన ముందరి తేది చెక్కులు/ఎలక్ట్రానిక్ ఆదేశాలు/ఒప్పందపత్రాలు మరియు/లేదా వాయిదాల చెల్లింపుకు వాడిన పత్రములను వెనువెంటనే మార్చి కొత్త ముందరి తేది చెక్కులను/ముందరి తేది చెక్కులు/ఎలక్ట్రానిక్ ఆదేశాలు/ఒప్పందపత్రాలు మరియు/లేదా వాయిదాల చెల్లింపుకు వాడిన పత్రములను అందించవలెను.

IX. బిఎఫ్ఎల్ తన అంగీకారంతో ఋణగ్రహీత తన లోను వాయిదాల సొమ్మును నెలసరి ఇఎమ్ఐ ల రూపంలో పాక్షికంగా పిడిసి ల రూపంలో మరియు పాక్షికంగా ఇసిఎస్/ఎడిఎమ్/డిసిసి/ఇతర ఎలక్ట్రానిక్ మరియు క్లియరింగ్ ఆదేశాల రూపంలో చెల్లించడానికి అంగీకరించవచ్చును.

X. లోను సౌకర్యం యొక్క తిరిగి చెల్లింపు వాయిదాల పద్ధతిలో పైన పేర్కొన్న అంశాల ద్వారా అనగా ముందరి తేది చెక్కులు, ఎలక్ట్రానికి లేదా ఇతర క్లియరింగ్ ఆదేశాలు వంటివి పూర్తిగా ఋణగ్రస్తుని విన్నపం మేరకు ఇవ్వబడినవని తెలుసుకొనవలెను.

12. ఏ విధమైనటువంటి వివాదాలు లేదా తేడాలు బిఎఫ్ఎల్ నకు చెల్లించవలసిన వాయిదా సొమ్మును లేదా ఇతర సొమ్ము నందు జాప్యమును చేయుటకు ఋణగ్రహీతకు అధికారమును కలిగించవు మరియు ఇట్టి సందర్భాలలో బిఎఫ్ఎల్ తన వద్దనున్న ముందరి తేది చెక్కులు, ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరే ఇతర ఎలక్ట్రానిక్ లేదా ఇతర క్లియరింగ్ ఆదేశాలను సంబంధిత చెల్లింపు తేదీల కొరకు బ్యాంకు నందు ప్రవేశపెట్టుటకు అధికారమును కలిగివుంటుంది.

13. క్లియరింగ్ హౌస్ నియమాలు మరియు మరేయితర కారణాల వలన ఋణగ్రహీత అందించిన ముందరి తేది చెక్కులు/ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/ మరే ఇతర ఎలక్ట్రానిక్ లేదా క్లియరింగ్ ఆదేశాలను ఋణగ్రస్తుని యొక్క బ్యాంకు నందు బిఎఫ్ఎల్ ప్రవేశపెట్టకపోయినప్పటికీ ఋణగ్రస్తుడు చెల్లించవలసిన లోను మొత్తముపై ఏ విధమైన ప్రభావం చూపించదు. చెక్కు నుండి డబ్బుగా మారుటలో జాప్యం లేదా నిర్లక్ష్యం, ముందరితేది చెక్కులు, ముందరి తేది చెక్కులు, ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరే ఇతర ఎలక్ట్రానిక్ లేదా ఇతర క్లియరింగ్ ఆదేశాలు పాడవడం లేదా నష్టపోవడం వంటి కారణాలకు బిఎఫ్ఎల్ ఏ విధమైన బాధ్యతను వహించదు. చెల్లించవలసిన వాయిదాల సొమ్ము ఏవిధమైన ఆలస్యం మరియు బిఎఫ్ఎల్ నోటీసు లేకుండా సమయానికి చెల్లించే పూర్తి బాధ్యత ఋణగ్రహీతదే.

14. బిఎఫ్ఎల్ నకు చెల్లించవల్సిన మొత్తము నుండి ఏవిధమైన తగ్గింపులు మరియు మినహాయింపులు ఉండరాదు. బాకీ ఉన్న సొమ్ము ఆధారంగానే అప్పు లేదా సొమ్మును విడుదల చేయడం జరుగుతుంది.

15. షెడ్యూలు యొక్క భాగం డి నందు ప్రత్యేకంగా వివరించిన ఋణగ్రహీత అడ్వాన్సుగా ఇచ్చిన వాయిదా సొమ్ము మరియు/లేదా సెక్యూరిటీ డిపాజిట్/ ముందుగా ఇచ్చిన సొమ్మును బిఎఫ్ఎల్ బాకీ ఉన్న సొమ్ము కొరకు తనకు తోచిన విధంగా సర్దుబాటు చేయడానికి బిఎఫ్ఎల్ నకు అధికారం కలదు.

16. ఈ ఒప్పంద పత్రం నందు బిఎఫ్ఎల్ నకు గల హక్కులను గుర్తించకుండా, వాయిదాల చెల్లింపులో ఏవిధమైన జాప్యము జరిగిన యెడల:

a. బిఎఫ్ఎల్ షెడ్యూలు ఎ&బి నందు వివరించిన అసలును తిరిగి పొందుటకు బిఎఫ్ఎల్ అధికారం కలిగివున్నది.

b. ఋణగ్రస్తుని జీతం లభించు ఖాతా నుండి వాయిదాల తగ్గించుకొనుట కొసే విధంగా ఫైనాన్సింగ్ ఏర్పాటు కలిగిన ఏదేని లోను పథకం నందు, ఆ ఖాతా నుండి సొమ్మును ఋణగ్రస్తుని ఉద్యోగ సంస్థ వెనుకకు తీసుకున్నప్పటికీ, బిఎఫ్ఎల్ నకు చెల్లించవలసిన సొమ్మునకు వడ్డీ చెల్లించవలసి ఉండును.

c. ఋణగ్రస్తుని నుండి బిఎఫ్ఎల్ వాయిదా సొమ్ము కొరకు ఏదేని సొమ్మును పొందినపుడు ముందుగా బిఎఫ్ఎల్ ఆలస్యమైన సొమ్ము యొక్క వడ్డీ మినహాయించుకున్న తరువాత బాకీవున్న వాయిదా సొమ్ము కొరకు జమచేయబడును.

17. ఋణగ్రహీత బిఎఫ్ఎల్‌తో కుదుర్చుకున్న ఒప్పంద పత్రం ప్రకారం చెల్లించవలసిన పూర్తి పైకం చెల్లించకుండా ఈ ఒప్పంద పత్రమును ఆపుచేయుటకు ఏవిధమైన హక్కును కలిగి ఉండరు.

18. ఈ ఒప్పందపత్రంలో పేర్కొన్న విధంగా, ఋణగ్రహీత వాయిదాల సొమ్ము, మంజూరు చేయబడిన లోను యొక్క బాకీసొమ్ము, వడ్డీ, అదనపు వడ్డీ, రుసుము, ఖర్చులు, స్టాంపు రుసుము మరియు ఇతర ఖర్చులతో పాటుగా మంజూరు అయిన లోనుకు సంబంధించిన ఇతర ఖర్చులతో కూడిన మొత్తమును (ఋణగ్రహీత చెల్లించవలసిన బాకీ) బిఎఫ్ఎల్‌నకు ఖచ్చితంగా చెల్లించవలెను. ఏదేని సమయంలో బిఎఫ్ఎల్ తన స్వంత నిర్ణయం మేరకు ఏవిధమైన కారణం లేకుండా ఋణగ్రహీత చెల్లించవలసిన మొత్తం బాకీ సొమ్మును చెల్లించమని కోరినపుడు, ఋణగ్రహీత ఏవిధమైన ఆలస్యం, వివాదం లేకుండా మరియు బిఎఫ్ఎల్ నోటీసు లేకుండా మొత్తం బాకీ సొమ్మును 7రోజులలో తిరిగి చెల్లించవలెను.

19. డీలర్/తయారీదారు/అమ్మకందారు నుండి ఆయా ఉత్పత్తిని పొందినపుడు డెలివరీ/అంగీకారమునకు ఋణగ్రహీత పూర్తి బాధ్యుడు మరియు బిఎఫ్ఎల్ ఆయా ఉత్పత్తి యొక్క డెలివరీకి లేదా డెలివరీ కాకపోవడానికి, నాణ్యతకు, స్థితికి, పనితనానికి, తగినదనానికి, రంగుకు మరియు మరేయితరములకు ఏ విధమైన బాధ్యతను కలిగివుండదు.

20. ఉత్పత్తి యొక్క ధర నందు ఏదేని పెరుగుదల/తగ్గుదల కారణంగా మంజూరు అయిన లోను సొమ్ము నందు ఏ విధమైన పెరుగుదల లేదా తగ్గుదలకు ఋణగ్రహీత హక్కుదారుడు కాదు.

**21. ఈ ఒప్పందం యొక్క వ్యవధి సమయంలో ఋణగ్రస్తుడు:**

a. ఈ ఒప్పందం నందలి తన బాధ్యతలను మరియు ఒడంబడికను తెలుసుకుని తదనుగుణంగా ఉండాలి

b. బిఎఫ్ఎల్ నకు చెల్లించవలసిన వాయిదా సొమ్మును ఏవిధమైన ఆలస్యం కాకుండా చెల్లించేలా మరియు వాయిదాల చెల్లింపు కొరకు ఇచ్చిన చెక్కులు/ఎలక్ట్రానిక్ క్లియరింగ్ ఆదేశాలు/ మరేయితర ఎలక్ట్రానిక్ లేదా ఇతర క్లియరింగ్ ఆదేశాలు సమయానికి పనిచేసేలా చూసుకోవలెను. వాయిదాల చెల్లింపు కొరకు బ్యాంకు ఖాతా నందు తగిన నిధులు ఉండేలా చూసుకొనుట, లేనియెడల తగిన నిధులను సమకూర్చవలెను. ఋణగ్రహీత బిఎఫ్ఎల్‌నకు వ్రాత పూర్వకంగా రిజిస్టర్ పోస్ట్ ద్వారా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, ముంబాయి పూణెరోడ్, పూణె411035 చిరునామాకు ఆయా చెల్లింపు విషయమై 3రోజుల ముందు తెలియజేయవలెను మరియు ఆయా వాయిదాను/ఇఎమ్ఐ ను ఏవిధమైన ఆలస్యం మరియు బిఎఫ్ఎల్ నోటీసు లేకుండా చెల్లించవలెను. ఋణగ్రహీత తన బ్యాంకు ఖాతానందు ఒక పనిదినము ముందే తగిన నిధులు ఉండేలా చూసుకుని, బిఎఫ్ఎల్ నిధులను తీసుకునేంతవరకు ఖాతా నందు నిధులు ఉండేలా చూసుకోవలెను.

c. ఆయా ఉత్పత్తిని మంచి సర్వీసుకు వీలయ్యే స్థితిలో ఉంచవలెను. అంతేకాకుండా అన్ని లైసెన్సులు, పన్నులు, భీమా, అంగీకారములు, ఒప్పందపత్రములు మరియు క్లియరెన్స్ లను పనిచేయు స్థితిలో ఉంచవలెను.

d. ఋణగ్రహీత యొక్క చిరునామా మరియు సంప్రదింపు వివరాలు అనగా ఫోన్/మొబైల్ నంబర్లలో కూడా మార్పులు ఉన్న యెడల రిజిస్టర్ పోస్ట్ ద్వారా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, ముంబాయి పూణెరోడ్, పూణె411035 నకు తెలియజేయవలెను.

e. ఋణగ్రహీత యొక్క ఉద్యోగం, వ్యాపారం లేదా వృత్తి నందు ఏవైనా మార్పులు ఉన్న యెడల రిజిస్టర్ పోస్ట్ ద్వారా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, ముంబాయి పూణెరోడ్, పూణె411035 నకు తెలియజేయవలెను. ఒకవేళ ఋణగ్రహీత స్వయం ఉపాధిని కలిగి ఉంటే తన యొక్క వ్యాపారం యొక్క ఆర్థిక లావాదేవీలను క్రమం తప్పకుండా బిఎఫ్ఎల్ నకు తెలియజేయుట ఋణగ్రహీత యొక్క బాధ్యత.

f. ఋణగ్రస్తుడు లేదా తన ఏజంట్ల ద్వారా ఉత్పత్తి వాడకానికి సంబంధించి చట్టబద్ధమైన చర్య, సూట్, నష్టం, మూడవవ్యక్తి జోక్యం వంటి విషయాలను బిఎఫ్ఎల్ నకు తెలియజేయవలెను
g. ఈ ఒప్పంద పత్రమునకు సంబంధించిన లేదా ఈ ఒప్పందంలో గల ఉత్పత్తి యొక్క ఖర్చులతో పాటు పన్నులను బిఎఫ్ఎల్ నకు తిరిగి చెల్లించవలెను.
h. ఆ ఉత్పత్తిని న్యాయబద్ధంకాని లేదా చట్టవ్యతిరేక చర్యలకు ఉపయోగించరాదు
i. ఆ ఉత్పత్తిని దాని స్థితి నుండి (ఆ ఉత్పత్తి వాహనం అయితే, అది రిజిష్టర్ అయిన స్థితి నుండి) బిఎఫ్ఎల్ నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా పేరుచేయరాదు.
j. ఆ ఉత్పత్తిని ఏదేని చట్ట బద్ధమైన విచారణ కొరకు తీసుకొనేలా, ఏదేని ప్రజా అధికార లేదా ప్రభుత్వ విభాగంచే జప్తుచేయబడేలా ఏదేని చర్యలు చేయకండి
k. భీమా యొక్క నియమాలలో అనుమతి లభించని పనులకు ఈ ఉత్పత్తిని ఉపయోగించుట లేదా ఉపయోగించుటకు అనుమతించుట చేయరాదు.
l. ఆ ఉత్పత్తికి సంబంధించి ప్రస్తుతపు మరియు భవిష్యత్ నందలి అవసరమైన అన్ని రకాల పన్నులు, ధరలు, డ్యూటీలు, రుసుములు మరియు అన్ని కప్పములను మరియు భాద్యతలను చెల్లించవలెను.
m. బిఎఫ్ఎల్ మరియు దాని అధికారులను ఆయా ఉత్పత్తి యొక్క స్థితి మరియు పనితనం పరిశీలించుటకు మరియు సోదా చేయుటకు, దాని పత్రములను తనిఖీ చేయుటకు అన్ని వీలయిన సమయాలలో అంగీకరించవలెను.
n. మంజూరు చేయబడిన లోను చెల్లింపునకు మరియు ఉత్పత్తిని మరింత బాగా పరిరక్షించుటకు బిఎఫ్ఎల్ నకు అన్ని విధములుగా సహకరించవలెను
o. ఈ ఉత్పత్తిని ఇచ్చివేయుటకు లేదా ఇచ్చివేయుటకు ప్రయత్నించడం లేదా అమ్ముట లేదా అమ్మివేయడానికి ప్రయత్నించుట, ఉత్పత్తి యొక్క భాగమును మార్చివేయుట వంటి పనుల వలన ఆయా ఉత్పత్తిపై బిఎఫ్ఎల్ యొక్క రక్షణపై ప్రభావం కలుగును.
p. చెల్లింపు తేదీలను దాటి వాయిదాలను లేదా బాకీల చెల్లింపును ఆలస్యం చేయరాదు.
q. అంగీకరించిన వాయిదా సొమ్ము యొక్క చెల్లింపునందు ఆలస్యం జరిగిన పక్షంలో బిఎఫ్ఎల్ ను ఆ ఉత్పత్తిపై చర్య తీసుకోవడానికి అడ్డగించరాదు లేదా ఆటంకపరచరాదు.
r. ఋణగ్రహీత దరఖాస్తు పత్రమును సమర్పించే సమయంలో దరఖాస్తు పత్రమును నింపుటకు అవసరమైన వాహనం యొక్క ఇంజన్ సంఖ్య, ఛాసిస్ సంఖ్య/సీరియల్ సంఖ్య/నమోదు సంఖ్య మొదలైనవి అందుబాటులో ఉండవు కనుక ఉత్పత్తి డెలివరీ అయిన 5రోజుల లోపు ఆయా వివరాలను బిఎఫ్ఎల్ నకు కావాల్సిన విధానం నందు అందించవలెను లేదా ఆయా వివరాలు లభించిన వెంటనే రిజిస్ట్రేషన్ పత్రం, పన్ను ధృవపత్రం మరియు భీమా పాలసీలను బిఎఫ్ఎల్ నకు సమర్పించవలెను.
s. పైన పేర్కొన్న వాహనాన్ని సంబంధిత రోడ్డు రవాణా అధికార యంత్రాంగంతో నమోదు చేయించవలెను మరియు రోడ్డు రవాణా అధికారులు /ధృవీకరించబడిన బజాజ్ ఆటో లిమిటెడ్ డీలర్ నుండి అసలు రిజిస్ట్రేషన్ ధృవపత్రమును పొందవలెను మరియు దాని ప్రతిని వెంటనే బిఎఫ్ఎల్ నకు సమర్పించవలెను. ఋణగ్రహీత అమ్మకపు ఇన్వాయిస్ నుండి 10 రోజుల లోపు అటువంటి ఉత్పత్తిని రిజిష్టర్ చేయించి, ఆయా రిజిస్ట్రేషన్ ధృవపత్రపు ప్రతిని బిఎఫ్ఎల్ నకు సమర్పించవలెను. ఈ వాహనపు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ఋణగ్రహీతచే నిర్వహించబడి ఆ ఉత్పత్తి పూర్తిగా బిఎఫ్ఎల్ యొక్క నియంత్రణలో ఉన్నట్లుగా నిర్ధారించుకొనవలెను. అవసరమయిన చోట్లన్నింటిలో సంబంధిత అధికార యంత్రాంగం నుండి కావలసిన అంగీకారములు/ లైసెన్సులు/దృఢత్వ పత్రముల తీసుకొనవలెను. బిఎఫ్ఎల్ నుండి వాహనమునకు ఎన్ఒసి విడుదల, ఋణగ్రహీత కావలసిన పూర్తి వివరములు (రిజిస్ట్రేషన్ సంఖ్య, రిజిస్ట్రేషన్ ధృవపత్రం ప్రతి) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, ముంబాయి పూణెరోడ్, పూణె411035 వద్ద గల అధికారిక బిఎఫ్ఎల్ కార్యాలయమునకు పంపి పొందవచ్చును.
t. ఈ ఒప్పందం క్రింద నిధులను ఆపివేయడానికి సౌకర్యాన్ని కోరినపుడు, ఋణగ్రహీత 7 రోజులలోపు బిఎఫ్ఎల్ చే నిధులను ఆపివేయించి అప్పటికి ఉన్న చార్జీలను బిఎఫ్ఎల్ పేరుపై ఉత్పత్తి రిజిస్ట్రేషన్ ధృవపత్రం నుండి తొలగించి మరియు/లేదా తగిన రిజిష్టర్ అధికారులచే ఒక ధృవపత్రమును బిఎఫ్ఎల్ యొక్క అధికారిక కార్యాలయం అయిన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్. ఆకుర్ది, ముంబాయి పూణె రోడ్, పూణె 411035 నకు రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపవలెను.
u. ఈ ఒప్పంద పత్రపు వ్యవధి సమయంలో వాహనపు దృఢత్వపు మరియు భీమా ధృవపత్రములను చూపవలెను

**22. హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు హామీలు:**

I. ఈ ఒప్పంద పత్రంలోని షెడ్యూలు ప్రకారం బిఎఫ్ఎల్ పరంగా సొమ్ము చెల్లింపు పూర్తిగా ఋణగ్రహీత యొక్క బాధ్యత
II. ఈ ఒప్పంద పత్రంలో తెలిపిన విధంగా ఏవిధమైన ఆలస్యం (విభాగం 24) సంభవించినా, ఋణగ్రహీత యొక్క భాద్యతల తక్షణ చెల్లింపు ఏవిధమైన వివాదం లేదా పోరాటం మరియు ఆటంకం
III. లేకుండా జరుగవలెను.
IV. ఈ ఒప్పంద పత్రం నందు ఇవ్వబడిన నియమాలు మరియు షరతులకు తగినట్లుగా ఋణగ్రహీత ప్రవర్తించవలెను

a. హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు అతని/ఆమె/వారు ఇచట ఏ సందేహం లేకుండా బిఎఫ్ఎల్ చే రచించబడిన అదనపు డిమాండునకు ఏదైనా సాక్ష్యము అవసరం లేదని అంగీకరించవలెను. బిఎఫ్ఎల్ ఉద్యోగిచే చెల్లించవలసిన సొమ్మును తెలుపుతూ సంతకం చేయబడిన ధృవపత్రం, ఏదైనా సమయంలో హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులకు రుజువుగా పనిచేయును.
b. హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు బిఎఫ్ఎల్ యొక్క మొదటి డిమాండుకు ఋణగ్రహీత లేదా మరేయితర వ్యక్తి అయినా ఏవిధమైన ఆటంకాలు మరియు షరతులు పెట్టకుండా సొమ్మును చెల్లించవలెను.
c. ఈ ఒప్పందపత్రంలోని అన్ని ఋణగ్రహీత యొక్క బాధ్యతలు పూర్తిగా నెరవేరేవరకు ఈ హామీ కొనసాగుతూ ఉండునని హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు పూర్తిగా అంగీకరించవలెను మరియు ఇది బిఎఫ్ఎల్ చే ఎన్ఒసి ధృవపత్రం లేదా ఏ బాకీ లేదని ధృవపత్రం విడుదలయ్యేవరకు కొనసాగును.
d. హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారుల బాధ్యత ఋణగ్రహీతతో పాటుగా ఉమ్మడిగా ఉండే భాద్యత కనుక ఈ హామీ యొక్క ప్రభావం యొక్క ప్రయోజనాలకొరకు హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు కూడా ఋణగ్రహీతచే ఉమ్మడిగా చెల్లించవలసిన బాకీనకు బాధ్యత కలిగివుంటుంది.
e. హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు బిఎఫ్ఎల్ పట్ల ఈ ఒప్పందపత్రంలోని తమ బాధ్యతలనుండి తప్పించుకొనుటకు ఎట్టి పరిస్థితిలోను వీలు కలుగదని, బిఎఫ్ఎల్ నకు బాకీ సొమ్మును పూర్తిగా చెల్లించి బిఎఫ్ఎల్ నుండి ఏ అభ్యంతరం లేదని ధృవపత్రం లభించేవరకూ ఈ ఒప్పందమునకు కట్టుబడి ఉంటారని అంగీకరించవలెను.
f. హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు బిఎఫ్ఎల్ చే వ్రాత పూర్వక నోటీసును విడుదల చేసిన వెంటనే ఋణగ్రహీత యొక్క అప్పును చెల్లించుటకు అంగీకరిస్తున్నట్లు తెలుపవలెను.
g. హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు బిఎఫ్ఎల్ నకు ఋణగ్రహీత చెల్లించవలసిన వాయిదాలకు సంబంధించిన ఈ ఒప్పంద పత్రంలో ఇవ్వబడినటువంటి ఏవిధమైన నష్టాలు, ధరలు, చార్జీలు మరియు ఖర్చుల గురించి బిఎఫ్ఎల్ నకు ఎల్లప్పుడూ తెలియపరుస్తూ ఉండవలెను.
h. బిఎఫ్ఎల్ ఋణగ్రహీత పరంగా లేదా ఇతరుల పరంగా నమోదు కాబడిన చర్యలకు అనుగుణంగా హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారుల పట్ల కూడా తగిన చర్య తీసుకోవడానికి బిఎఫ్ఎల్ నకు పూర్తి అధికారం ఉన్నట్లు హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు అంగీకరించవలెను.
i. హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులచే ఇవ్వబడిన ఈ హామీ భారతీయ చట్టముల ప్రకారం నిర్వర్తించబడును
j. బిఎఫ్ఎల్ హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారుల యొక్క పేర్లను మరియు వారితో సమర్పించబడిన ఇతరత్రా సమాచారాన్ని బిఎఫ్ఎల్ నకు తోచిన విధంగా ఏదేని క్రెడిట్ బ్యూరో, లేదా ఇతర బిఎఫ్ఎల్ నకు సమంజసమని తోచిన ఇతర వ్యక్తులకు తెలుపగలదని మరియు ఈ విషయంలో బిఎఫ్ఎల్ ప్రశ్నించుటకు వీలులేదని హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు అంగీకరించవలెను. బిఎఫ్ఎల్ నకు ఋణపడివున్న ఋణగ్రహీతకు హామీని అందించిన హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు కూడా బిఎఫ్ఎల్ నకు ఋణగ్రస్తులు అయినందున వారి పేర్లను మరియు ఇతర సమాచారమును బిఎఫ్ఎల్ నకు సమంజసమనిపించిన ఏదేని క్రెడిట్ బ్యూరో/వ్యక్తికి తెలియపరచడానికి బిఎఫ్ఎల్ అధికారం కలిగివున్నదని మరియు ఈ విషయంలో ప్రశ్నించుటకు హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులకు ఏవిధమైన అధికారం లేదని గుర్తించి అంగీకరించవలెను.
k. ఈ లోను ఒప్పంద పత్రం యొక్క విభాగం 26 నందు ఇవ్వబడిన అంశం హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులను కూడా ఈ ఒప్పందానికి పూర్తిగా కట్టుబడేలా చేయును కావున వారు ఈ ఒప్పందములో భాగమని హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు అంగీకరించవలెను.
l. హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారుల యొక్క హామీ ఈ ఒప్పంద పత్రం యొక్క తేదీ నుండి అమలులోనికి వస్తుంది మరియు ఋణగ్రహీత మరియు హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు పూర్తిగా లోను బాకీ సొమ్మును, వడ్డీని మరియు ఋణగ్రహీత చెల్లించవలసిన అన్నిరకాల ఖర్చులను బిఎఫ్ఎల్ యొక్క పూర్తి సంతృప్తికి చెల్లించిన తరువాతనే ఇది ఆపివేయబడుతుంది.
m. హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు ఇచ్చే హామీ కేవలం బిఎఫ్ఎల్ నకు మాత్రమే పరిమితం కాదు మరియు బిఎఫ్ఎల్ దీనిని పూర్తిగా లేదా కొంతభాగమును ఇతర వ్యక్తులకు కూడా అందించే అవకాశం కలదు.
n. ఈ ఒప్పందానికి సంబంధించి హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులకు ఇవ్వబడే ఏదేని నోటీసును అందుకున్న తరువాత హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు దానిని తప్పనిసరిగా జవాబు అందించాలి మరియు ఈ నోటీసు హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులకు వారి ముందు వ్యాపారం లేదా వ్యక్తిగత చిరునామాకు సాధారణ పోస్ట్ ద్వారా లేదా వారి చిరునామా వద్ద వదిలిపెట్టిన వానికి సమాధానం అందించవలెను. అలా పంపిన ఏదేని నోటీసును హామీదారుడు పోస్టు చేసిన 48 గంటలలోపు స్వీకరించవలెను మరియు దీనికి హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు అంగీకరించవలెను.

**23. భీమా**

a. ఋణగ్రహీత ఈ లోను బాకీ గల వ్యవధిలో ఏ విధమైన ఆలస్యం లేకుండా ఆయా ఉత్పత్తికి సంబంధించి అన్ని రకాలైన ప్రమాదాలకు భీమా చేయించుకొనుటకు, సమయానికి తగినట్లుగా భీమాను తిరిగి పునరుద్ధించడానికి పూర్తిగా బాధ్యులు. ఎట్టి పరిస్థితిలోను ఉత్పత్తి యొక్క భీమాకు గాను, ఉత్పత్తికి ప్రమాదం కారణంగా మూడవవ్యక్తి ద్వారా సంభవించే తగాదాలకు బిఎఫ్ఎల్ ఎట్టి సమయంలోను బాధ్యత వహించదు. ఋణగ్రహీత బిఎఫ్ఎల్ ద్వారా గ్రూప్ ఇన్సూరెన్స్ కవర్ క్రింద ప్రీమియమ్ ను చెల్లించుటకు ఆ సౌకర్యాన్ని వినియోగించుకోవడానికి ఋణగ్రహీత విన్నపించుకున్నప్పుడు మాత్రమే బిఎఫ్ఎల్ దానికి అవకాశం కలిగించును.
b. ఋణగ్రహీత మరణం సంభవించిన సందర్భంలో, నామినీలు/చట్టబద్ధ వారసులు కావలసిన పత్రములను సమర్పించి మరియు ఈ క్లెయిమ్ ప్రక్రియను ఏవిధమైన ఆలస్యం, తగాదాలు లేకుండా పూర్తిచేయడానికి అంగీకరించవలెను మరియు బిఎఫ్ఎల్ నకు చెల్లించవల్సిన లోను సంబంధిత బాకీ ఏమైన వుంటే దానిని బిఎఫ్ఎల్ పొందడానికి భీమా కంపెనీకి అనుమతిని ఇవ్వవలెను. అంతేకాకుండా అనుకున్న మొత్తమును నేరుగా పొందడానికి బిఎఫ్ఎల్ మరియు భీమా కంపెనీలకు నామినీలు ఏవిధమైన ఆటంకము కలిగించరాదు. ఈ ఆటో లోను నందు ఏమైన తక్కువ జరిగినట్లయితే దానిని నామినీలు/చట్టబద్ధ వారసులచే వసూలుచేయబడుతుంది.
c. ఆయా ఉత్పత్తికి ఏదేని నష్టం, దొంగిలించబడడం, నాశనం కావించబడడం, భీమా నందు పేర్కొనబడిన ఏదేని ప్రమాదం లేదా ఇతరత్రా ప్రమాదం మరియు ఋణగ్రహీత యొక్క పొరపాటు లేదా ఇతరముల కారణంగా ఏమైన సంభవించినపుడు, ఋణగ్రహీఅ ఇది జరిగిన 48 గంటలలోపు బిఎఫ్ఎల్ యొక్క కార్యాలయం అయిన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, ముంబాయి పూణె రోడ్, పూణె 411035 నకు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మరియు ఈ నష్టం గురించి భీమా కంపెనీకి తెలియజేయవలెను. అంతేకాకుండా ఇది సంభవించిన వెంటనే 48 గంటలలోపు ఋణగ్రహీత జరిగిన నష్టం, కోల్పోవడం, దొంగిలించబడడం లేదా నాశనమునకు సంబంధించి పోలిసునకు ఒక రిపోర్ట్ / ఎఫ్ఐఆర్ నమోదు చేయవలెను.

d. ఆ ఉత్పత్తి కనిపించకపోయినా, దొంగిలించబడినా, నాశనం కావించబడినా బిఎఫ్ఎల్ నకు భీమా కంపెనీ నుండి ఆ సొమ్ముకు సంబంధించి మంజూరు చేసిన లోను మరియు ఇతర బాకీలు అనగా భవిష్యత్తులో చెల్లించవల్సిన సొమ్ముతో పాటు ఆ మొత్తమును తీసుకొనుటకు మొదటి హక్కును కలిగి ఉండును. అలా తీసుకున్న తరువాత ఇంకా ఏదైనా సొమ్ము మిగిలివుంటే దానిని ఋణగ్రహీతకు చెల్లించబడును మరియు ఏదైనా లోపం జరిగితే ఋణగ్రహీత ఆ సొమ్మును చెల్లించవలసి ఉంటుంది. అయినప్పటికీ లోపం జరిగిన సొమ్మును బిఎఫ్ఎల్ కు తోచిన విధంగా ఋణగ్రహీత వాయిదాల రూపంలో చెల్లించవచ్చును. తగ్గిన సొమ్ము పూర్తిగా చెల్లించబడేవరకు బిఎఫ్ఎల్ తన దగ్గర గల ముందరి తేది చెక్కులను వినియోగించుకోగలదు.

e. ఒకవేళ ఆ ఉత్పత్తి పాడయిననట్లయితే, బిఎఫ్ఎల్ ఆ వాహనాన్ని తిరిగి బాగుచేయగలమని భావించిన సందర్భంలో, బిఎఫ్ఎల్ తను తీసుకున్న భీమా సొమ్మును మరమ్మత్తుల కొరకు తిరిగి ఋణగ్రహీతకు ఇచ్చి, యధాతదంగా అసలు నియమాల ప్రకారం మంజూరు చేసిన లోనును కొనసాగించును.

**24. రక్షణ**

a. ఋణగ్రహీత చెల్లించవల్సిన లోను సొమ్ము మాత్రమే కాకుండా మంజూరు చేయబడిన లోను, వడ్డీ, అదనపు వడ్డీలు, రుసుము, ఖర్చులు మరియు ఇతరములు అన్నీ ఆ ఉత్పత్తి హామీ గా ఉండును మరియు ఆ ఉత్పత్తిపై మొదటి మరియు పూర్తి హక్కు బిఎఫ్ఎల్ నకు మాత్రమే ఉండును.

b. ఋణగ్రహీత కూడా అంగీకరించునది ఏమనగా ఆలస్యం జరిగిన సందర్భములో ఆయా హామీని (వాహనమును) బిఎఫ్ఎల్ ఏవిధమైన ముందరి నోటీసు లేకుండా జప్తు చేయవచ్చును.

**25. డిఫాల్ట్ అగు సందర్భాలు:**

డిఫాల్ట్ అనగా ఈ ఒప్పందపత్రములో పేర్కొన్న నియమాలు మరియు ఒడంబడికలను నెరవేర్చడంలో ఋణగ్రహీత విఫలమయినట్లయితే ఆ స్థితిని డిఫాల్ట్ అంటాము.

a. నెలసరి వాయిదాలను చెల్లించడంలో డిఫాల్ట్ సంభవించిన మరియు బిఎఫ్ఎల్ నకు చెల్లించవలసిన ఆ సొమ్ము యొక్క కొంత భాగం లేదా ఇతర ఖర్చుల బాకీ ఈ ఒప్పంద పత్రం లేదా ఇతర ఒప్పంద పత్రపు నియమాల ప్రకారం ఋణగ్రహీత మరియు బిఎఫ్ఎల్ మధ్య నిర్వహించబడును

b. ఋణగ్రహీత నోటి మాటద్వారా గానీ లేదా వ్రాతపూర్వకంగా బిఎఫ్ఎల్ నకు ఏదేని తప్పుడు సమాచారం అందించినపుడు

c. ఈ ఉత్పత్తి జప్తు చేయబడినపుడు, జతచేయబడినపుడు, ఎవరైన అధికారి యొక్క ఆధీనం లోనికి తీసుకున్నప్పుడు, ఇతర వ్యక్తులు ఏవేని చర్యలు తీసుకున్నప్పుడు, ప్రమాదం ద్వారా మూడవ పార్టీకి వాహనపు భాగములకు నష్టం వాటిల్లినపుడు, దొంగిలించబడినపుడు

d. ఋణగ్రహీత మరణించినపుడు, తనకు అప్పు ఇచ్చిన వారితో ప్రమాదంలో ఉన్నప్పుడు, తన యొక్క ఆస్తులపై ఇతర చర్యలను అనుమతించినపుడు

e. ఋణగ్రహీత భాగస్వామ్యంలో వ్యాపారం చేస్తున్న సందర్భములో, అతని భాగస్వాములు దివాళా తీసినపుడు, తన ఆస్తులు మరియు ఆ వ్యాపారంలో తన భాగంపై ఇతర చర్యలకు అనుమతించినపుడు

f. ఋణగ్రహీత ఏదైన ఒక పరిమితమైన సంస్థగా ఉన్నప్పుడు, తన కంపెనీని తనకు తానుగా పరిసమాప్తి చేయడం లేదా తనకు అప్పు ఇచ్చిన వారి కొరకు తన సంస్థను పరిసమాప్తి చేయడం మరియు మరే యితర ప్రక్రియ నందు ఋణగ్రహీత తనకు తాను సిక్ ఇండస్ట్రియల్ కంపెనీల చట్టం, 1985 పరంగా ఋణాత్మక నికర విలువను చూపించడం వంటివి

g. బిఎఫ్ఎల్ యొక్క ఆసక్తి మరియు రక్షణ నందు బిఎఫ్ఎల్ ఉద్దేశ్యం ప్రకారం సంభవించే సందర్భాలు

h. బిఎఫ్ఎల్ చే ఒక ఋణగ్రహీత వలె లేదా సహ–ఋణగ్రహీత వలె లేదా హామీదారుని వలె ఏదేని డిఫాల్ట్ సంభవించిన సమయంలో ఋణగ్రహీత పాల్పడే ఏదేని డిఫాల్ట్, ఋణగ్రహీత చెల్లించవల్సిన బాకీగా ఉండి బిఎఫ్ఎల్ నుండి ఏవిధమైన నోటిసు లేకుండా చెల్లించవలసి ఉండును. ఒకవేళ ఆయా బాకీని లేదా దానిలో భాగమును చెల్లించడానికి ఋణగ్రహీత విఫలమైనపుడు, బిఎఫ్ఎల్ చే ఫైనాన్స్ అందించబడిన ఆ ఉత్పత్తిని బిఎఫ్ఎల్ ఆదీనంలోనికి ఇచ్చి బిఎఫ్ఎల్ కు సంతృప్తి కలిగే విధంగా మొత్తం బాకీలను చెల్లించవలెను. దానికి అదనంగా బిఎఫ్ఎల్ తన ఆధీనంలో ముందరి తేది చెక్కులు/ఎలక్ట్రానిక్ క్లియరింగ్ ఆదేశాలు/ఆటో డెబిట్ ఆదేశాలు/మరేయితర ఎలక్ట్రానిక్ క్లియరింగ్ ఆదేశాలను డబ్బుగా మార్చుకోవడానికి బిఎఫ్ఎల్ అధికారం కలిగివున్నది.

i. ఋణగ్రహీత నుండి బిఎఫ్ఎల్ నకు సమర్పించబడి డబ్బుగా మార్చుకొనుటలో సమస్యలు కలిగినవి

j. ఏదేని కారణంగా ఋణగ్రహీత అందించిన పిడిసిలు/ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/ మరేయితర క్లియరింగ్ ఆదేశాలకు డబ్బును చెల్లించకుండా ఋణగ్రహీత అందించిన ఆదేశాలు

k. ఆయా ఆస్తి యొక్క రిజిస్ట్రేషన్ ధృవపత్రమును, భీమా పత్రమును మరియు దానిని తిరిగి పునరుద్ధరించుటను సమర్పించుటలో వైఫల్యం

l. ఈ ఒప్పంద పత్రములో పేర్కొన్న విధంగా ప్రత్యేక అంశములను అందించుటలో ఋణగ్రహీత వైఫల్యం చెందుట

**26. డిఫాల్ట్ జరిగిన సందర్భములో నివారణలు:**

ఈ క్రింది పేర్కొన్న అంశములలో ఏవిధమైన పక్షపాతం లేకుండా ఈ ఒప్పంద పత్రం క్రింద గల ఇతర హక్కులు మరియు నివారణలు:

a. బిఎఫ్ఎల్ మంజూరుచేయబడిన లోనును పూర్తిగా వెనుకకు తీస్కుని ఋణగ్రహీతపై చర్యలు తీసుకొనుటకు హక్కు కలిగివున్నది.

b. పిడిసిలు/ఇసిఎస్ ఆదేశాలు/ఎడిఎమ్/మరే ఇతర ఎలక్ట్రానిక్ లేదా ఇతర క్లియరింగ్ ఆదేశాలు చెల్లకపోవడం వలన సంభవించిన డిఫాల్ట్ కొరకు, సెక్షన్ 138 క్రింద నెగోషియబుల్ అంశముల చట్టం 1881 ద్వారా బిఎఫ్ఎల్ చర్యలు తీసుకోవడానికి మరియు చెల్లింపు మరియు సర్దుబాటు చట్టం 2007 క్రింద విడుదల చేసిన చెక్కు చెల్లని కేసుతో చర్యలు తీసుకోవచ్చును.

c. బిఎఫ్ఎల్ ప్రయోజనాలను కాపాడడానికి సివిల్ విధానము కోడ్ & ఇండియన్ పీనల్ కోడ్ తగిన నిబంధనల చేయబడినవి మరియు ఎలాంటి ఇతర చట్టం క్రింద లేదా ఇతర నాయ పరిష్కారాల సహాయాన్ని తీసుకోవాలి.

d. బిఎఫ్ఎల్ యొక్క ఇతర హక్కులకు ఏవిధమైన పక్షపాతం లేకుండా, ఈ ఒప్పందం ప్రకారం ఋణగ్రహీత చెల్లించవలసిన ఏదేని సొమ్మును చెల్లించడానికి విఫలమైన సందర్భములో, 7రోజుల డిఫాల్ట్ నందు ఆ సొమ్ము బాకీగా మారి, ఏదేని కారణంగా డిఫాల్ట్ సంభవించి ఋణగ్రహీత, సహ–ఋణగ్రహీత, సహ–దరఖాస్తుదారు/హామీదారు లేదా చట్టబద్ధ వారసులు 15 రోజులలోపు వాహనాన్ని బిఎఫ్ఎల్ ఆధీనంలోనికి ఇవ్వకపోయినట్లయితే, ఆ సొమ్ము బాకీగా మారి డిఫాల్ట్ సందర్భం జరిగినట్లయితే బిఎఫ్ఎల్/దాని యొక్క ఏజంట్లు/దాని ప్రతినిధులు ఆ వాహనంపై భౌతికపరమైన చర్య తీసుకోవడానికి అర్హత కలిగివుంటారు. ఈ ఉత్పత్తిని హామీగా ఉపయోగించి బిఎఫ్ఎల్ కు రావలసిన సొమ్మును రాబట్టుకొనుటకు హక్కుదారుగా ఉంటారు. ఋణగ్రహీత, సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు/హామీదారుడు మరియు చట్టబద్ధ వారసులు బిఎఫ్ఎల్ వాహనాన్ని ఆధీనంలోనికి తీసుకోవడానికి ఏవిధమైన ఆటంకం కలిగించరని అంగీకరించవలెను. బిఎఫ్ఎల్ ఆ వాహనాన్ని అమ్మడానికి, అద్దెకు ఇవ్వడానికి లేదా వ్యక్తిగతంగా దానిని అమ్మకానికి ఉంచడానికి హాక్కు కలిగి, బిఎఫ్ఎల్ నకు పూర్తి సంతృప్తి కలగని పక్షంలో ఋణగ్రహీత మిగిలిన సొమ్మును జమచేయవలెనని అంగీకరించమైనది.

e. ఏదేని సమయంలో బిఎఫ్ఎల్తో అందుబాటులో ఉండు ఇతర పరిష్కారాలను ఏవిధమైన పక్షపాతం లేకుండా ఆ వాహనంపై చర్యలు తీసుకునే అధికారం కలిగివున్నది మరియు ఇది కూడా మంజూరు చేయబడిన లోను వెనుకకు బిఎఫ్ఎల్ చే తీసుకున్నప్పటికీ ఋణగ్రహీత ఒప్పంద పత్రంలో పేర్కొన్న ఏ ఖర్చులను చెల్లించడం లేదని నిర్ధారించుకున్న ఎడల వాహనంపై చర్యలు తీసుకోగలదు.

f. బిఎఫ్ఎల్ విభాగం 26(డి) నందు వివరించినటువంటి ఏవేని అంశములకు అనుగుణంగా ఆ వాహనంపై చర్యలు తీసుకునే అధికారం కలదు.

g. ముందుగా తెలిపిన విధంగా (ఈ ఉత్పత్తి షెడ్యూలు యొక్క భాగం బి నందు వివరంగా ఇవ్వబడినది) ఏవైనా మూడవ పార్టీ వ్యక్తులు ఏవైనా చర్యలు తీసుకున్నప్పుడు ఋణగ్రహీత వెంటనే బిఎఫ్ఎల్ నకు ఆ విషయమును తెలియజేయవలెను.

**27. తీర్పు**

అన్ని వివాదాలు, తేడాలు మరియు/లేదా ఈ ఒప్పందముపై చెలరేగిన ఆంక్షలు తీర్పు మరియు సర్దుబాటు చట్టం 1996 నాటి నియమాల ప్రకారం తీర్పు ద్వారా సర్దుబాటు కావచ్చును లేదా ఈ తీర్పు ఏకపక్ష తీర్పుగా లేదా బిఎఫ్ఎల్ చే ఎంచుకోబడిన తీర్పుగా అనుకోవచ్చును. ఈ చర్యల తీసుకోవడానికి ఆంగ్లభాషను మాధ్యమంగా ఉపయోగిస్తారు. అటువంటి తీర్పు ద్వారా ఇవ్వబడినదానిని ఆఖరి నిర్ణయంగా ఒప్పందంలోని అందరికీ వర్తించేలా అంగీకరిస్తారు. ఎంచుకున్న తీర్పుదారుడు చనిపోతున్న లేదా సర్దుబాటు చేయు స్థితిలో లేకపోయిన, బిఎఫ్ఎల్ వేరొక తీర్పుదారుని ఏర్పాటు చేస్తుంది. అటువంటి తీర్పుదారుడు తన ముందరి వ్యక్తి వదిలిపెట్టిన స్థాయి నుండి కొనసాగుతాడు. ఈ తీర్పునకు సంబంధించిన వేదిక పూణె (మహారాష్ట్ర రాష్ట్రం) & మరియు హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు పూర్తిగా దీనికి అంగీకరించి ఉండవలెను.

**28. స్వాధీనపరచుకోవడం మరియు హామీ/ఉత్పత్తిని వదిలించుకోవడం (షెడ్యూలు నందలి భాగం బి నందు వివరించబడినది)**

a. డిఫాల్ట్ సంభవించిన సమయంలో (విభాగం 25నందు వివరించినట్లుగా) షెడ్యూలు నందలి భాగం ''బి'' నందు తెలిపిన ఉత్పత్తిని స్వాధీనపరచుకునే చర్య బిఎఫ్ఎల్ లేదా దాని యొక్క ఏజంట్లు/ప్రతినిధుల ద్వారా జరపబడును.

b. పేర్కొన్న ఉత్పత్తిని స్వాధీన పరచుకోవడానికి ముందు మాట ద్వారా గాని లేదా వ్రాతపూర్వకంగా గాని బిఎఫ్ఎల్ నుండి ఋణగ్రహీతకు తెలియజేయబడును

c. ఉత్పత్తిని స్వాధీనపరచుకోవడానికి గాను బిఎఫ్ఎల్ ఆ ఉత్పత్తి ఉన్న ప్రాంతం ఎవరి ఆధీనం లోనికి ఆ పోలీసు శాఖవారిని సంప్రదించడం ద్వారా బిఎఫ్ఎల్ అధికారులు/ఏజంట్లు/ప్రతినిధులు శాంతివంతమైన వాతావరణంలో నిర్వహిస్తారు.

d. ఆ ఉత్పత్తిని స్వాధీన పరచుకున్న తరువాత అధికారిక ఏజంట్లు/ప్రతినిధులు ఆయా ఉత్పత్తి యొక్క వివరాలను క్లుప్తంగా పేర్కొంటారు.

e. ఋణగ్రహీత, హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు వారి బాధ్యతలను తెలిపిన కాల వ్యవధిలో నిర్వర్తించుటకు విఫలమైన సంధర్బంలో బిఎఫ్ఎల్ ప్రయత్నించి మరియు క్రమపద్ధతిలో సమస్యను పరిష్కరిస్తుంది

f. ఋణగ్రహీత/హామీదారులచే నేరుగా మరియు పరోక్షంగా ప్రశాంతతను నెలకొల్పడానికి ఈ ప్రక్రియ అంతటా బిఎఫ్ఎల్ అధికారులు/ఏజంట్లు/ ప్రతినిధులచే మర్యాదపూర్వకమైన వాతావరణాన్ని నెలకొల్పబడును.

g. ఋణగ్రహీతచే సంభాషణ అంగీకారమైన వ్యాపార భాషలో ఉండును

h. ఉత్పత్తిని స్వాధీనపరచుకున్నప్పటికీ, ఒప్పంద పత్రంలోని నియమాలు మరియు షరతులు ఋణగ్రహీత యొక్క భాధ్యతలను/ఒడంబడికను ఏమాత్రం ప్రభావితం చేయవు. సహ–ఋణగ్రహీత/సహ దరఖాస్తుదారు& హామీదారుడు వాహనాన్ని స్వాధీన పరచుకున్న తరువాత ఋణగ్రహీత నుండి చెల్లించాల్సిన బాకీ అమ్మకానికి ముందు ఋణ ఖాతాకు బాధ్యత కలిగి ఉంటారు.

i. బిఎఫ్ఎల్ నకు చెల్లించవలసిన బాకీ సొమ్మును తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనపుడు, బిఎఫ్ఎల్ ఆయా ఉత్పత్తిని అమ్మడం ద్వారా బాకీని చెల్లుబాటు చేసుకొనుటకు హాక్కు కలిగి ఉంటుంది. బిఎఫ్ఎల్ నకు రావలసిన మొత్తం లోను సొమ్ము మరియు ఇతర ఖర్చులు కాకుండా మిగిలిన అదనపు సొమ్మును ఋణగ్రహీతకు చెల్లించడం జరుగును మరియు లోను సొమ్ము పూర్తిగా తీరకపోయినట్లయితే, ఋణగ్రహీత, హామీదారుడు, సహ–హామీదారుడు/సహ–దరఖాస్తుదారు ఏవిధమైన ఆలస్యం మరియు డిఫాల్ట్ లేకుండా తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

j. స్వాధీన పరచుకున్న ఉత్పత్తి యొక్క అమ్మకం బిఎఫ్ఎల్ ద్వారా ఒక పారదర్శకమైన విధానం ద్వారా అనేకమంది కొనుగోలుదార్లు/ విడి వ్యక్తులు లేదా ఆన్లైన్ హౌస్ ద్వారా విన్నపాలను సేకరించడం ద్వారా జరపబడును. అటువంటి అమ్మకపు ప్రక్రియలోనికి ప్రవేశించే ముందు ఋణగ్రహీతకు & హామీదారునికి 7 రోజులలో మొత్తం బాకీ సొమ్మును మరియు మిగిలిన ఖర్చులను తిరిగి చెల్లించమని ఒక నోటీసు ఇవ్వబడుతుంది. ప్రైవేటు వ్యవహారాలు లేదా పబ్లిక్/ప్రైవేటు  అమ్మకం విధానం ద్వారా అమ్మకం జరిగిన తరువాత బిఎఫ్ఎల్ తన స్వంత విచక్షణతో అన్ని ఖర్చులను లెక్కగడుతుంది. ఇటువంటి ధరలు, ఖర్చులు, యార్డు అద్దెలు మరియు బ్రోకరేజ్ ఖర్చులు అన్ని ఆ అమ్మకం నందే మినహాయించబడుతాయి. అమ్మకం చర్యల ద్వారా వచ్చిన సొమ్ము అటువంటి సుంకము చెల్లించడానికి సరిపడని సమయంలో బిఎఫ్ఎల్ ఆదేశం మేరకు ఋణగ్రహీత, హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు ఆ ఖర్చులను చెల్లించవలసి ఉంటుంది.

k. బిఎఫ్ఎల్ తనకు అమ్మకం ప్రక్రియ తర్వాత వచ్చిన లోటును భర్తీ చేసుకొనుటకు తన తీర్పుదారుని ద్వారా, ఈ ఒప్పంద పత్రంలోని సంబంధింత చట్టసంబంధ ప్రక్రియ ద్వారా బాకీని తీసుకోవడానికి తన హక్కును కొనసాగిస్తుంది.

l. బిఎఫ్ఎల్ ఋణగ్రహీత, సహ ఋణగ్రహీత యొక్క ఉత్పత్తి/వాహనం యొక్క అమ్మకంపై వచ్చిన లోటుకు సంబంధించిన పూర్తి వివరాలను, లోను సొమ్మును పూర్తిగా చెల్లించలేని పక్షంలో ఋణగ్రహీత, సహ ఋణగ్రహీతకు బదులుగా హామీదారుని యొక్క వివరాలను ఆర్బిఐ లేదా ఆర్బిఐ నకు బదులుగా గల వేరొక సంస్థచే ధృవీకరించబడిన క్రెడిట్ బ్యూరోనకు తెలియజేయును. ఈ క్రెడిట్ బ్యూరో మరియు/లేదా మరేయితర ఏజన్సీ ముందు తెలిపిన సమాచారమును వారికి సమంజసమని తోచిన వారికి తెలియజేయడం జరుగుతుంది మరియు దీనికి ఋణగ్రహీత, సహఋణగ్రహీత మరియు హామీదారుడు పూర్తిగా సిద్ధంగా ఉండవలెను.

29. బాకీ చెల్లింపు తేదిన వాయిదా యొక్క చెల్లింపునకు ఋణగ్రహీతచే బిఎఫ్ఎల్ నకు బిఎఫ్ఎల్ యొక్క స్థానిక శాఖ/ప్రాంతీయ కార్యాలయం లేదా బిఎఫ్ఎల్ యొక్క ధృవీకరించబడిన అధికారుల/ప్రతినిధుల లేదా బిఎఫ్ఎల్ రిజిష్టర్ కార్యాలయం అనగా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్., ఆకుర్ది, ముంబాయి పూణె రోడ్, పూణె 411035, మహారాష్ట్ర చిరునామాకు రిజిష్టర్ పోస్ట్ను పంపడం ద్వారా జరపబడును.

30. ఈ ఒప్పంద పత్రం ప్రకారం ఋణగ్రహీత, హామీదారుడు/సహ ఋణగ్రహీత/సహ దరఖాస్తుదారులకు ఏదేని నోటిసు ఇవ్వడం కొరకు నేరుగా ఋణగ్రహీత, హామీదారుడు/సహ ఋణగ్రహీత/సహ దరఖాస్తుదారులకు అందజేయడం లేదా సాధారణ పోస్ట్ ద్వారా లేదా ఒప్పంద పత్రం నందు పేర్కొన్న వారి చిరునామా వద్ద వదలిపెట్టడం చేయవచ్చును. అటువంటి నోటిసును పంపిన 48 గంటలలో ఋణగ్రహీతచే స్వీకరించబడవలెను.

31. షెడ్యూలు నందు భాగం ఎ నందు పేర్కొన్నట్లుగా చెల్లింపు తేదీల వద్ద అన్ని వాయిదాలను ఋణగ్రహీత చెల్లించిన తదుపరి మరియు బిఎఫ్ఎల్ నకు ఒప్పంద పత్రంలో పేర్కొన్న ఇతర అన్ని ఖర్చులను చెల్లించిన తరువాత ఈ మంజూరు చేయబడిన లోను ముగింపుకు వస్తుంది.

32. బాకీ ఉన్న సొమ్ము మరియు ఋణగ్రహీతచే చెల్లింపబడే సొమ్ముకు సంబంధించి బిఎఫ్ఎల్ చే ఉపయోగించబడిన ఖాతా యొక్క ఏదేని స్టేట్‌మెంట్ స్వీకరించబడవలెను మరియు ఇది పేర్కొనబడిన సొమ్ముకు ధృవపరిచే ఋజువుగా ఉండవలెను. పైన పేర్కొన్న దానికి ఏవిధమైన పక్షపాతం లేకుండా, ఋణగ్రహీత ఏదేని స్టేట్‌మెంటును సవాలు చేయాలనుకున్నప్పుడు, ఋణగ్రహీత పూర్తి వివరాలను బిఎఫ్ఎల్‌నకు 7రోజులలోపు బిఎఫ్ఎల్ యొక్క కార్యాలయం అయిన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, ముంబాయి పూణె రోడ్, పూణె 411035, మహారాష్ట్ర చిరునామాకు రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపించవలెను మరియు దాని తర్వాత ఋణగ్రహీత ఎట్టి పరిస్థితిలోను సవాలు చేయడానికి వీలు కుదరదు. ఋణగ్రహీత వాయిదాల యొక్క సొమ్మును ఆలస్యం లేదా డిపాల్ట్ చేయడానికి వీలు కలుగదు.

33. భారతీయ రిజర్వు బ్యాంకు యొక్క అవసరాలకు అనుగుణంగా కంపెనీ చేయవలసిన నియమావళిని ఏర్పరుచుకున్నదని బిఎఫ్ఎల్ ప్రకటించినది. ఇదే కంపెనీ యొక్క కార్యాలయాలలో ప్రదర్శింపబడును మరియు ఇది ఋణగ్రహీత, హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు లచే ఏసమయంలోనైనా తనిఖీ చేయించబడవచ్చును. ఈ సమాచారం కంపెనీ వెబ్‌సైట్ అయిన www.bajajfinance.com లేదా www.bajajautofinance.com నందు ప్రదర్శింపబడును.

34. ఋణగ్రహీత యొక్క విన్నపంపై బిఎఫ్ఎల్ లోను మొత్తమును వెనుకకు తీసుకోగలదు. దీనికొరకు బిఎఫ్ఎల్ ఋణగ్రహీతకు సంబంధిత చార్జీలను ఆ తేదికి బాకీ ఉన్న సొమ్ముపై 3% రేటుతో అందిస్తుంది. (ఇతరత్రా సంబంధిత పన్నులు మరియు ఖర్చులు అదనంగా చేర్చబడును)

35. ఋణగ్రహీత బిఎఫ్ఎల్ యొక్క బ్యాంకింగ్ శాఖ లేని ప్రాంతానికి చెందినవాడయితే, బిఎఫ్ఎల్ స్థానిక క్లియరింగ్ కొరకు ఋణగ్రహీత ఇచ్చే ముందరి తేది చెక్కులతో పాటుగా ఋణగ్రహీత ముందస్తుగా రూ.100/– లను తన చెక్కులను సేకరించుటకు అయ్యే ఖర్చుకొరకు చెల్లించవలసి ఉంటుంది.

36. బిఎఫ్ఎల్ ఋణగ్రహీతకు నియమాలు మరియు షరతులలో అనగా మంజూరు తేది షెడ్యూలు, వడ్డీ రేట్లు, సర్వీసు చార్జీలు, ముందస్తు చార్జీల వంటి వాటిలో మార్పులు ఉన్నట్లయితే నోటీసును అందిస్తుంది. వడ్డీరేట్లలోని మార్పులు మరియు చార్జీలు ఊహించిన విధంగా చేయునట్లుగా బిఎఫ్ఎల్ నిర్ధారించవలెను. ఋణగ్రహీత ముందుగా తెలిపిన మార్పుకు కట్టుబడి ఉండి, ఏవిధమైన తగాదాను లేవనెత్తకూడదు.

**37. హక్కుల యొక్క ఒప్పగింత:**

a. ఋణగ్రహీత ఒప్పందము యొక్క హక్కులను మరియు నియమాలను మార్చుటకు ఏవిధమైన హక్కులను కలిగి ఉండడు మరియు దీనికొరకు బిఎఫ్ఎల్ యొక్క వ్రాతపూర్వక అంగీకార పత్రం కావలెను. ఋణగ్రహీత ఎవరికి ప్రసారం చేయకూడదు లేదా తన ఉపయోగం కొరకు తప్ప మరే యితర పనికి ఉపయోగించరాదు.

b. ఈ ఒప్పంద పత్రమునకు సంబంధించి అన్ని ఖర్చులు, చార్జీలు, ఖర్చులు, పన్నులు, డ్యూటీలు మాత్రమే కాకుండా, ఏపైనా పత్రముల నిర్వహణ, సృష్టించడం, గుర్తించడం లేదా దానికొరకు ప్రయత్నించడం మరియు భీమా కలిగించడం, స్వాధీనం లోనికి తీసుకోవడం లేదా నిర్వహించడం, నిల్వ చేయడం మరియు అమ్మడం వంటి వానికి అయ్యే ఖర్చులు ఋణగ్రహీతనుండి తీసుకోబడుతాయి.

c. బిఎఫ్ఎల్ ఆర్థిక సహాయం పొందిన ఏపేని బ్యాంకులు లేదా ఫైనాన్షియల్ హౌస్‌లు డిమాండ్ చేసిన సందర్భములో, ఋణగ్రహీత నేరుగా బ్యాంకులకు/ఫైనాన్షియల్ సంస్థలకు చెల్లించవలెను. బ్యాంకర్లు/ఫైనాన్షియల్ సంస్థల యొక్క హక్కులను అనగా బాకీలను సేకరించుట మరియు ఉత్పత్తిపై హక్కులను తిరస్కరించే చర్యలను చేయనని ఋణగ్రహీత అంగీకరంచవలెను.

d. బిఎఫ్ఎల్ ఈ ఒప్పందములోని బాధ్యతలను అనగా అన్ని హక్కులను, నియమాలను, బాధ్యతలను అమ్మకం కొరకు, బదిలీ కొరకు, రక్షణకొరకు తనకు సమంజసమని తోచిన పేరొక వ్యక్తికి అందించుటకు/బదిలీ చేయుటకు బిఎఫ్ఎల్ అధికారము కలిగి ఉన్నది మరియు ఇట్టి అధికారము పొందిన వ్యక్తికి ఒప్పందంలోని తమ నియమాలను ఋణగ్రహీత, హామీదారుడు, సహ–ఋణగ్రహీత, సహ–దరఖాస్తుదారు నిర్వర్తించవలెను.

38. ఋణగ్రహీత, సహ ఋణగ్రహీత, సహ దరఖాస్తుదారు, హామీదారుడు ఏపేని వినియోగదారుల తగాదాల కొరకు చర్యలను బిఎఫ్ఎల్ నకు వ్యతిరేకంగా చేయాలనుకున్నప్పుడు, దానిని పూణెలోని కేవలం మహారాష్ట్రలోని న్యాయస్థానాలలో మాత్రమే ప్రవేశపెట్టడానికి అంగీకరించవలెను మరియు బిఎఫ్ఎల్ ఋణగ్రహీత, సహ ఋణగ్రహీత/సహ దరఖాస్తుదారు, హామీదారునిపై దేశంలోని ఏదేని భాగంలో క్రిమినల్/సివిల్ కేసులను నమోదు చేయడానికి పూర్తి హక్కును కలిగివున్నదని ఋణగ్రహీత, సహ ఋణగ్రహీత/సహ దరఖాస్తుదారు, హామీదారులు అంగీకరించవలెను.

**39. బిఎఫ్ఎల్, తనకు సమంజసం మరియు అవసరం అనుకున్నప్పుడు అన్నింటినీ లేదా దేనినైనా బయలుపరిచగలదు:**

a. ఋణగ్రహీత, హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు యొక్క సమాచారం

b. ఋణగ్రహీత, హామీదారుడు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులచే సమర్పించబడిన లోను సౌకర్యం, లోను నియమాలు మరియు/లేదా ఆస్తుల వివరాలను బిఎఫ్ఎల్ యొక్క లబ్ధి కొరకు

c. లోను సౌకర్యం యొక్క నియమాలు, ఆస్తులు/ఉత్పత్తికి సంబంధించి ఋణగ్రహీత, సహ ఋణగ్రహీత/సహ దరఖాస్తుదారు, హామీదారులచే తలదాల్చిన/తలదాల్చుకోబోతున్న నియమాలు

d. ముందుగా పేర్కొన్న వివాదాల పట్ల ఋణగ్రహీత, హామీదారు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు ముందుగా చెప్పిన నియమాలను విరమించుకొనుటకు పూనుకున్నందుకు ఏర్పడిన ఏపేని డిపాల్ట్ ఆర్‌బిఐచే లేదా ఆర్‌బిఐ చే ధృవీకరించబడిన ఏదేని సంస్థతో గుర్తించబడిన క్రెడిట్ బ్యూరోనకు చెందును. సిబి లేదా ఇతర ఏజన్సీ బిఎఫ్ఎల్‌చే తీసుకోబడిన సమాచారమును తమకు తగిన విధంగా ఉపయోగించుకొనుటకు అధికారం కలిగివుంటారు. ఈ సందర్భంలో సిబి మరియు/లేదా మరేయితర ఏజన్సీ అయినా వారిచే సిద్ధం చేయబడిన ఆ సమాచారమును ఆర్‌బిఐనకు బదులుగా బిఎఫ్ఎల్/ఫైనాన్సియల్ సంస్థలకు మరియు ఇతర క్రెడిట్ హామీదారులకు లేదా నమోదుకాబడిన వినియోగదారులకు చేరవేయవచ్చును. ఋణగ్రహీత, హామీదారుడు/సహ ఋణగ్రహీత/ సహ–దరఖాస్తుదారులచే బిఎఫ్ఎల్ నకు సమర్పించబడే సమాచారం సమయానుగుణంగా సత్యాపై మరియు ఖచ్చితమై ఉండవలెను.

40. ఋణగ్రహీత, హామీదారు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు ఈ ఒప్పంద పత్రంలోని తన యొక్క బాధ్యత విడిగా ఉన్నదని మరియు మిగిలిన వాటిలో కీలకమైనదని అంగీకరించవలెను. వీటిలో ఏపేని బాధ్యత ఏ కారణం చేతనైనా న్యాయస్థానంచే అమలుకు సాధ్యం కాదు భావిస్తే, ఋణగ్రహీత, హామీదారు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు ఈ ఒప్పందంలోని మిగిలిన నియమాలకు కట్టుబడి ఉండవలెను.

41. ఋణగ్రహీత ఈ ఒప్పంద పత్రంలోని వడ్డీ రేటు, పీనల్ చార్జీలు, సర్వీస్ చార్జీలు మరియు ఋణగ్రహీతచే చెల్లించబడే ఇతర చార్జీలు సమ్మతమైనవేనని మరియు తనకు అంగీకరమేనని నిర్ధారించవలెను.

42. ఋణగ్రహీత, హామీదారు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు లోను ఒప్పంద పత్రం యొక్క అంగీకార పత్రం ఋణగ్రహీత, హామీదారు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారు నిరక్ష్యరాస్యుడయిన సందర్భములో అతను/ఆమె/వారికి అర్ధమయ్యే భాషలో పూర్తిగా వివరించబడినదని మరియు అర్ధం కావించబడినదని మరియు దాని తరువాతనే సంతకం మరియు వేలిముద్రను వేయడం జరిగినదని నిర్ధారించవలెను. ఇతర సందర్భాలలో ఋణగ్రహీత, హామీదారు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులకు ఆంగ్లభాష చదవడం రాని పక్షంలో నియమాలను మరియు షరతులను అర్ధమయ్యేవిధంగా అందించడం జరిగినదని, వాటికి అంగీకరించిన తరువాతనే అతని/ఆమె/వారి సంతకమును మరియు వేలిముద్రను వేయడం జరిగినదని నిర్ధారించవలెను.

43. ఈ ఒప్పంద పత్రం, షెడ్యూలు మరియు ఇతర జతపరచిన పత్రములు, పేర్కొన్న నియమాలను మరియు షరతులను ఏకంచేయుట లేదా మాటల ద్వారా జరిగిన అన్ని బేరసారాలకు సంబందించిన పత్రములు, లోను మంజూరు పత్రం, ఒప్పంద పత్రానికి ముందుగా నిర్వర్తించబడిన సెక్యూరిటీ పత్రములు, ఒప్పంద పత్రము యొక్క నియమాలకు అదనంగా చేర్చబడినవి. ఈ ఒప్పంద పత్రంలోని లేదా వేరే ఇతర పత్రములలోని నియమాలు మరియు షరతుల మధ్య ఏపేని తగాదాలు తలెత్తిన సందర్భంలో మరియు ఒప్పందం లోని నియమాలు మరియు షరతులు, లోన్ వ్యవధి షీటులు/మంజూరు అయిన లోను పత్రములు సర్దుబాటు చేయబడును.

44. అన్ని నోటీసులు, ఆర్డరులు, సమన్లు, సూచించే లేఖలు, ఋణగ్రహీత, హామీదారు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారుల ఫైల్ చేయబడవలసిన కేసులు, ప్రస్తుతం బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, పాత ముంబాయి–పూణె హైవే, పూణె–411035 వద్ద గల బిఎఫ్ఎల్ కార్యాలయం నందు రిజిస్టర్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ ద్వారా మాత్రమే పంపవలెను. బిఎఫ్ఎల్ ఏ రకమైన సంభాషణ/సమాచారమును తన శాఖలు, ప్రాంతీయ కార్యాలయాలు లేదా దాని ఏజెంట్లు మరియు బజాజ్ ఆటో లిమిటెడ్ డీలర్లు, దాని ఔట్‌లెట్లుతో పాటు సర్వీసింగ్ కేంద్రాల వద్ద పరిగణలోనికి తీసుకోదు మరియు దీనికి ఋణగ్రహీత, హామీదారు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు అంగీకారం తెలుపవలెను.

**45. బిఎఫ్ఎల్ వినియోగదారుల సేవను అందించుట:**

ఏదేని సేవల సంబంధింత సమస్యల కొరకు, వినియోగదారులు బిఎఫ్ఎల్ ను క్రింది వాని సంప్రదించవచ్చును:

a. వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్లు 09225811110 లేదా 18002092235 లేదా ల్యాండ్‌లైన్ నంబర్ 33005000 నంబర్లకు ప్రాంతీయ ఎస్‌టిడి కోడును జతచేసి సంప్రదించవచ్చును

b. మా రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద వినియోగదారుల గ్రీవన్స్ సెల్ నందు సంప్రదించండి: హెడ్ కష్టమర్ కేర్, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, పాత ముంబాయి–పూణె హైవే, పూణె–411035. మహారాష్ట్ర

c. మాకు మెయిల్ చేయుటకు **bflcustomercare@bajajauto.co.in** ను ఉపయోగించండి.

d. మా రిజిస్టర్డ్ కార్యలయం వద్ద వినియోగదారుల గ్రీవన్స్ సెల్ నకు వ్రాయండి: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, పాత ముంబాయి–పూణె హైవే, పూణె–411035. మహారాష్ట్ర నకు రిజిష్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్ ద్వారా పంపండి.

హెల్ప్‌లైన్ నంబర్లు మరియు గ్రీవన్స్ సెల్ యొక్క నూతన వివరాలు **www.bajajfinance.com** లేదా www.bajajautofinance.com నందు అందుబాటులో ఉండును.

2వ లెవల్–దయచేసి హెడ్–వినియోగదారుల సేవ, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, పాత ముంబాయి–పూణె హైవే, పూణె–411035. మహారాష్ట్ర నకు వ్రాయండి లేదా **bflheadcustomercare@bajajauto.co.in** నకు ఈమెయిల్ చేయండి. మేము 7 పనిదినాలలో మీకు స్పందిస్తాము.

3వ లెవల్–నోడల్ అధికారి కొరకు నోడల్ అధికారి, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆకుర్ది, పాత ముంబాయి–పూణె హైవే, పూణె–411035. మహారాష్ట్ర నకు వ్రాయండి లేదా **bflnodalofficer@bajajauto.co.in** నకు ఈమెయిల్ చేయండి. మేము 7 పనిదినాలలో మీకు స్పందిస్తాము.

**46. అంగీకారం**

ఋణగ్రహీత, హామీదారు/సహ–ఋణగ్రహీత/సహ–దరఖాస్తుదారులు ఇచట ప్రకటించునది ఏమనగా:

a. వారు ఒప్పంద పత్రమును పూర్తిగా మరియు షెడ్యూలు నందలి ఇవ్వబడిన వివరాలతో పాటుగా చదివినారు మరియు అవి వారి సమక్షంలో నింపబడి సంతకం చేయబడినవి. వారు అన్ని షరతులతో పాటుగా వివరాలతో కట్టుబడి ఉంటారు.

b. ఈ ఒప్పంద పత్రం మరియు ఇతర పత్రములు వారికి తెలిసిన భాష నందు వివరించడమైనది మరియు వారు అన్ని విభాగాల యొక్క పూర్తి అర్ధాన్ని అర్ధం చేసుకున్నారు.

c. ఈ ఒప్పంద పత్రం చెల్లుబాటు అవుతుందని వారు అంగీకరించారు మరియు బిఎఫ్ఎల్ అధికారి సంతకం చేసిన వెంటనే ఇది ఆ తేదిపై చట్టబద్దంగా మారుతుంది.

d. ఈ ఒప్పంద పత్రం క్రింద బిఎఫ్ఎల్ ఏదైనా కట్టుబడి ఉండడానికి వదిలివేసినట్లయితే, దానిని ఈ ఒప్పందపత్రం క్రింద బిఎఫ్ఎల్ హక్కు యొక్క తిరస్కరణగా చూడబడదని వారు అంగీకరించినారు.

e. ఈ ఒప్పందపత్రంలోని ఏపేని విభాగం, షెడ్యూలు యొక్క వివరణ యొక్క సందర్భంలో ఆంగ్లభాషను సర్దుబాటు జరిగినదని వారు అంగీకరించినారు.

f. నియమాలు మరియు షరతులు మరియు షెడ్యూలు యొక్క ప్రతి, బిఎఫ్ఎల్ అధికారి నుండి వారు స్వీకరించినట్లుగా మరియు దానిని అర్ధమయ్యే మరియు ఆంగ్లభాషలో పొందినట్లుగా నిర్ధారించినారు.

సాక్ష్యం కొరకు అన్ని పార్టీలు విచ్చేసి వారి సమక్షమును తెలిపిన రోజు, నెల మరియు సంవత్సరం

Left thumb

సంతకం/వేలిముద్ర (ఎడమచేయి) లేదా ఋణగ్రహీత(లు):_________________________

ఋణగ్రహీత(ల) పేరు:___________________________

Please sign with in box

దయచేసి బాక్సునందు సంతకం చేయండి

సాక్షి యొక్క సంతకం:___________________________

సాక్షి యొక్క పేరు: ____________________________

చిరునామా: _______________________________

Left thumb

(నా సమక్షంలో సంతకం పెట్టి వేలిముద్రను వేయడం జరిగింది)

సహ-ఋణగ్రహీత(ల) యొక్క సంతకం:_________________________

సహ-ఋణగ్రహీత(ల) యొక్క పేరు:___________________________

చిరునామా :__________________________________

హామీదారుని పేరు: ____________________________

చిరునామా: ______________________________

సాక్షి యొక్క సంతకం: _________________________

సాక్షి యొక్క పేరు: _________________________

చిరునామా: _________________________

నా సమక్షంలో సంతకం చేసి వేలిముద్రను వేయడం జరిగింది

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు**

అధికారిక సంతకం

# ప్రామిసరి నోటు

డిమాండుపై రూ.____________________లను నేను/మేము _____________________________________________________ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ నకు చెల్లించడానికి మొత్తం రూ.______________________/(అక్షరాలా____________________________________________________________________________________) మేము అంగీకరిస్తున్నాము. ఇది తేది ____________ రోజు ____________సెల ______ సంవత్సరం నందు జరిగినది.

| | |
|---|---|
| | అంటించవలసినవి |
| ఋణగ్రహీత యొక్క సంతకం సహ–ఋణగ్రహీత యొక్క సంతకం | రూ.1 రెవెన్యూ స్టాంపు |
| | |
| గమనిక: కంపెనీ అయిన పక్షంలో కంపెనీ యొక్క సాధారణ సీల్‌ను అంటించవలెను. | |

తేదీ:–___________________________ X______________________

# వాహనం లోను ఒప్పందం యొక్క షెడ్యూలు స్థాపించు విభాగం

ప్రతిపాదన సంఖ్య : ________________________________ ఒప్పందం తేది:____________________
ఋణగ్రహీత యొక్క పేరు : ________________________________
చిరునామా : ________________________________
________________________________

సహ దరుఖాస్తుదారు పేరు : ________________________________
చిరునామా : ________________________________
: ________________________________

హామీదారుని పేరు : ________________________________
చిరునామా : ________________________________
: ________________________________

విభాగం ఎ
డీలరు పేరు : ________________________________
చిరునామా : ________________________________
: ________________________________

విభాగం బి
ఉత్పత్తి వివరాలు:

వివరణ : మోడల్ : ____________________ తయారీదారు : ____________________
ఇంజన్ సం: ఛాసిస్ సం: :____________________ తయారీ సంవత్సరం : ____________________
రిజిస్టర్ సంఖ్య : ____________________

I. ఫైనాన్స్ చేసిన సొమ్ము/లోను:________________________________
ఫైనాన్స్ చార్జీలు/వడ్డీ :________________________________[ఒప్పందం యొక్క విభాగం 5 మరియు 6 చదవండి]
మొత్తం : ____________________ వ్యవధి : ____________________
వాయిదా : ____________________ మొదటి వాయిదా చివరి తేదీ: ____________________

II. **బౌన్స్ కొరకు పీనల్ చార్జీలు డిపాల్ట్/సెలకు రూ. 350 వరకు & ఆలస్యం సొమ్ము జరిమానా బాకీసొమ్ముపై 3%కు మించకుండా.**

III. ఉత్పత్తి భీమా విలువ రూ. ________________________________

IV. (1)(*) అడ్వాన్సు వాయిదా రూ.________________________________
పూర్తి వాయిదాల సంఖ్య____________________ మరియు పాక్షిక వాయిదాల సంఖ్య ____________________
(*) చివరి వాయిదా సంఖ్యపై ____________________ నుండి ____________________ సెక్యూరిటి డిపాజిట్ రూ. లను సర్దుబాటు చేయబడును.

(1) ________________________________
వడ్డీ డిపాజిట్________________________________% సంవత్సరానికి ముందరి తేది చెక్కులు

| బ్యాంకు | క్ర.సం. | చెక్కు సంఖ్య<br>నుండి వరకు | చెక్కుల యొక్క తేది | చెక్కుల యొక్క సొమ్ము | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| మొత్తం | | | | | |

(2) ఆదేశాల పత్రం – ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీసు (అప్పు క్లియరింగ్)

| బ్యాంకు పేరు | వాయిదా యొక్క సొమ్ము | వ్యవధి<br>(M/BIM/Qty) |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

ఖాతా కలిగివున్న వారి పేరు :________________________________
ఉమ్మడి ఖాతా కలిగివున్న వారి పేరు :________________________________
ఖాతా సంఖ్య :________________________________
ఎమ్ఐసిఆర్ కోడు: :________________________________

(ఋణగ్రహీత సంతకం)

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బదులుగా
అధికారిక సంతకం

తేది ______________________

నుండి ______________________

______________________

______________________

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

ముంబై-పూణె రోడ్ ఆకుర్ది,

పూణె – 411035

అయ్యా,

దయచేసి మీరు నా అభ్యర్ధనపై మంజూరు చేసిన లోనును గమనించండి. నేను ఇప్పటికే సంబంధిత లోను ఒప్పందముపై __________ తేదిన సంతకం చేసి ఉన్నాను మరియు దానిని మీకు పంపివున్నాను. మన లోను ఒప్పందమునందు నేను/మేము మీకు అనుకూలంగా ఉండేట్లు నాకు/మాకు స్వంతమైన వాహనం/వస్తువును మీకు బాకీ ఉన్న సొమ్మును చెల్లించేంతవరకు తనఖా వలె ఉంచుతున్నాము.

మీచే ఫైనాన్స్ కావించబడిన ఈ వస్తువును మీకు ఇవ్వడంలో నేను/మేము విఫలమైన పక్షంలో నెలసరి వాయిదాలను చెల్లించలేని డిపాల్టు సందర్భంలో, నేను/మేము ఆయా వస్తువును మీ కంపెనీ స్వాధీనపరచుకోవడానికి అంగీకారం తెలుపుతూ, దానికొరకు ఆయా వాహనం ఉన్న ఏదేని ప్రదేశంలోనికి మీరు ప్రవేశించవచ్చని తెలుపుతున్నాము. ఆ వస్తువును స్వాధీనం లోనికి తీసుకున్న తరువాత, కంపెనీ ఆయా వస్తువును (వస్తువుకు వదిలిపేయబడిన లేదా జతచేయబడిన ఏదేని భాగములను కూడా వస్తువు గానే పరిగణించబడును) నాకు బదులుగా మంచి ధరకు "ఎలాగైనా, ఎక్కడైనా " పద్ధతి ప్రకారం అమ్మకం జరపవచ్చును.

ధన్యవాదములు

మీ విధేయులు

ఋణగ్రహీత(లు) సంతకం ________________________

పేరు _____________________________________

ప్రాంతీయ రవాణా అధికారికి,

అయ్యా,

అంశం : మోటారు వాహనం సంఖ్య __________________________________________ కొరకు ఏ అభ్యంతరం లేదని ధృవపత్రం

నేను/మేము పైన పేర్కొన్న మోటార్ వాహనాన్ని ____________________________________________________________________________________

తేదీన ____________________________________________________________ నకు అమ్మకం జరిపిన కారణంగా మిమ్ములను ఈ బదిలీకి సంబంధించి ఆటిఒ వద్ద ఏ అభ్యంతరం లేదని ధృవీకరణ పత్రం అందించవలసినదిగా కోరుచున్నాము.

ధన్యవాదములు,

మీ విధేయులు

X___________________________

తేది: ________________

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ నకు,

అయ్యా,

అంశం : ప్రతిపాదన సంఖ్య: ________________ తేది: ________________ ఆఖరి మొత్తం :____________________

వస్తువు వివరాలు: తయారీ __________________________ వాహనం రిజిష్టర్ సంఖ్య. ______________________

నేను ఇచట స్వచ్ఛందంగా పైన పేర్కొన్న వాహనాన్ని బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు ఫైనాన్షియర్/తిరిగి స్వాధీనపరచుకొనే ఏజన్సీ ______________________________ నకు స్వాధీన పరుస్తున్నాను, పైన పేర్కొన్న ఫైనాన్స్ సొమ్మును తిరిగి చెల్లించలేక డిపాల్టుగా మారి వారి నియమాలు మరియు షరతులను ఉల్లంఘించిన కారణంగా ఈ హక్కులను వారికి అందిస్తున్నాను. అంతేకాకుండా నేను బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ నకు పైన పేర్కొన్న మొత్తం బాకీ సొమ్మును 10రోజుల వ్యవధిలో చెల్లించగలిగిన పక్షంలో బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆయా వస్తువును అదే స్థితిలో తిరిగి అందిస్తుంది.

ముందు తెలిపినట్లుగా 10 దినాలలో నేను సొమ్మును తిరిగి చెల్లించలేకపోయినట్లయితే, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ నాకు బదులుగా ఆయా వస్తువును అమ్మకం జరిపి మిగిలిన బాకీ సొమ్ము కొరకు జమ పరచుకోవచ్చును. దీనితో పాటుగా ఆ సొమ్ములో ఏదైనా లోటు జరిగినట్లయితే, ఆయా లోటును భర్తీ చేయుటకు నేను బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ నకు సొమ్మును చెల్లిస్తానని అంగీకరిస్తున్నాను.

ఋణగ్రహీత యొక్క సంతకం x____________________________

## అమ్మకపు రశీదు

ధన్యవాదములతో

శ్రీ________________________________________________________________________________________________

_________________________________________________________________ నుండి పొందిన సొమ్ము రూ. _____________________________

(అక్షరాలా __________________________________________________________) నా ________________________________________

అమ్మిన తరువాత వచ్చిన పూర్తి అమ్మకం ధర అయిన_________________________________ ను ఈ రోజున డెలివరీ కూడా ఇవ్వబడినది. ఈ లావాదేవీ పూర్తి అయినది మరియు సొమ్ము నగదు రూపంలో స్వీకరించడం జరిగినది.

X__________________

(రెవెన్యూ స్టాంపు మీదుగా సంతకం)

పేరు : ___________________________________

చిరునామా : ___________________________________